# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 08, నవంబర్ 2025 16 పేజీలు




## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సేవలు అందేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**వైద్య బృందాన్ని అభినందించిన కలెక్టర్**

గోదావరిఖని, ప్రభాతవార్త: రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ

2 లో..





# భవిష్యత్.. భావితరానిదే

**కరీంనగర్, ఎడ్యుకేషన్,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నూతన ఆవిష్కరణలపై ఆధారపడి ఉందనీ రాష్ట్ర గవర్నర్,చాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు.నిరంతర అభ్యాసమే విజయానికి మార్గమని తెలిపారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో గవర్నర్ పర్యటించారు. కరీంనగర్శాతవాహన విశ్వవిద్యాలయ రెండవ స్నాతకోత్సవం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో పరిశోధనలు నిర్వహించి25 మందికి పీహెచ్ డీ పట్టాలు,2018 నుంచి 2023 వరకు చదువుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 129 మంది విద్యార్థులకు 161 మంది విద్యార్థులకు బంగారు పతకాలు గవర్నర్ అందజేశారు.గవర్నర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.విద్యారంగం బోర్డు, చాక్ పీస్ లకే మాత్రమే పరిమితం కావద్దన్నారు.

**సామాజిక రుగ్మతల నివారణకు కృషి చేయాలి**

**ఇంటికే పరిమితం కావద్దు**

**భవిష్యత్ ఆవిష్కరణలపై ఆధారపడి ఉంది**

**విద్య తరగతి గదులకే పరిమితం కావద్దు**

**కరీంనగర్‌లో పర్యటించిన రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ**


సాంకేతికతతో, పోటీ తత్వంతోముందుకు సాగాలని తెలిపారు. ప్రతీ విద్యార్థి నైపుణ్యం, నిరంతర అభ్యాసాలె విజయానికి దోహదం చేస్తాయన్నారు.ప్రపంచ విజ్ఞానాన్ని ఆహ్వానించాలని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చు కోవాలన్నారు. శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం విద్యార్థులను విజయం దిశగా తీసుకెళుతుందన్నారు.విద్యార్థుల మేధాశక్తే వారి ప్రయోగశాలగా అభివర్ణించారు. విద్యార్థుల ఆలోచనలు, శ్రమ, సృజనాత్మకత



2 లో..

## రూ.100 కోట్ల ప్రభుత్వ భూ వివాదం..

# కబ్జానా? కొనుగోలా?



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** జగిత్యాల పట్టణ పరిసర ప్రాంత ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం ప్రజా ప్రయోజనార్థం కిరోసిన్ డీజిల్ పెట్రోల్ విక్రయాలకై 20 గుంటల భూమిని దారం వీర మల్లయ్య అనే వ్యక్తికి లీజుకు ఇవ్వగా ఆ భూమిని నకిలీ పాత్రలు సృష్టించి అక్రమంగా స్వాధీనం చేసుకుని కుటుంబ సభ్యులు పంపకాల తో పాటు అందులో కొంత భూమిని విక్రయించారని సుమారు 100 కోట్ల ఆస్తిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నారు అని గత 50 సంవత్సరాల నుండి మున్సిపల్ పాలకవర్గంతో పాటు ప్రజా సంఘాలు

2 లో..

**నిద్రమత్తులో జగిత్యాల మున్సిపాలిటీ**

**పట్టించుకోని పాలకవర్గం ప్రజాపతినిధులు అధికారులు**

**70 సంవత్సరాలుగా ఎటు తేలని అక్రమ భూవివాదం**

**4 గుంటలు భూమి పెట్రోల్ డీజిల్ కిరోసిన్‌కై కొద్దిరోజులు లీజుకు**

**16 గుంటల భూమి లీజు తర్వాత కబ్జా చేశారని ఆరోపణలు**

**మున్సిపాలిటీలో పలు రికార్డుల తారుమారు**

**గతంలో పలు మున్సిపల్ పాలకవర్గాలు భూమి స్వాధీనానికి తీర్మానాలు**

**బాల పత్రంతో 20 గుంటల భూమి లో అమ్మకాలు భవనాల నిర్మాణాలు**

**ఈ భూ కబ్జాను తెరపైకి తెచ్చిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**ఈ భూవివాదంపై కమిటీ వేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**




2 లో..

## జిల్లా జనరల్ ఆస్పత్రిలో..

# నిర్లక్ష్యం

**రోగుల ఆరోగ్యంతో చెలగాటం**

**మహిళా డాక్టర్ లాంగ్ లీవ్..**

**ఆసుపత్రి సేవలు లాక్**

**ఫిజియోథెరపీ విభాగం స్తబ్దం**

**సూపరింటెండెంట్ నిరక్ష్యపు సమాధానం**

**మహిళా రోగులకు ఇబ్బందులు**

**పరికరాలు మూలకు!**

**డిఎంహెచ్‌వో చర్యలకు సిద్ధం**

**సిరిసిల్ల, ప్రభాతవార్త**

రాజన్న సిరిసిల్ల జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఫిజియోథెరపీ సేవలు నిలిచిపోయినట్లు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆస్పత్రిలో నియమితులైన మహిళా ఫిజియోథెరపీ డాక్టర్ గత రెండు నెలలుగా సెలవులో ఉన్నారు. నెలన్నర కాలంగా డ్యూటీకి హాజరు కానప్పటికీ, సమస్యపై ఆస్పత్రి వర్గాలు సరైన స్పందన చూపలేదనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో శుక్రవారం ప్రభాతవార్త జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్‌ను

## భవిష్యత్తు భావితరానిదే

### (మొదటి పేజీ తరువాయి..)

వారిని సమాజంలో ముందుకు తీసుకెళ్తాయని వివరించారు. అవకాశం, సమానత్వం సృజనాత్మకతతో, దృఢ నిశ్చయంతోఎదగాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయాల్లో ఉన్నతమైన విద్యా ప్రమాణాలు నెలకొల్పాలని తెలిపారు. విశ్వవిద్యాలయానికి న్యాక్,ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ దిశగా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పిలుపునిచ్చారు. సాంకేతిక తతో, పోటీ తత్వంతోముందుకు సాగాలన్నారు. సాంకేతిక అభ్యాసం అనేక అవరోధాలను అవకాశాల మధ్య వ్యత్యాసాలను చెరిపివేసిందని తెలిపారు.ప్రపంచ విజ్ఞానాన్ని ఆహ్వానించాలని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని అన్నారు.అనంతరం వైస్ ఛాన్సలర్ యు.ఉమేష్ కుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ జె.బి.రావు, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,శాతవాహన యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ లు,విద్యార్థులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధికి కృషిచేయాలి: కరీంనగర్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. కరీంనగర్ ను టీబీ, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా పర్యటన పర్యటనలో భాగంగా గవర్నర్ శాతవాహన యూనివర్సిటీలో జరిగిన రెండవ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, ప్రముఖ వ్యక్తులతో లతో ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్ జిల్లా సమగ్ర స్వరూపంతో పాటు జిల్లా విశేషాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు వివరించారు.జిల్లాలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో నీటిపారుదల, వైద్య ఆరోగ్య, విద్య , జల్ జీవన్, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకం, సమగ్ర శిక్ష అభియాన్, భవిత కేంద్రాలు గ్రామ సడక్ యోజన, టిబి ముక్త్ భారత్, ఆయుష్మాన్ భారత్ , గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, గృహ నిర్మాణం మహాలక్ష్మి ౖ పథకం అమలు, ఇందిరమ్మ ఇండ్లు, ఆది కర్మయోగి అభియాన్, తదితర పథకాలపై లెక్కలతో సహా వివరించారు.అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ, టి బి వ్యాధి నివారణ కోసము ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలనీ, టిబి రాకుండా జాగ్రత్త పడాలనీ, టిబి వ్యాధి నివారణ కోసము చాల రకాల మందులు వచ్చాయన్నారు. కవులు, రచయితలు, ప్రజా ప్రతినిధులు అందరిని టీబీ నియంత్రణలో బాగస్వామ్యం చేయాలన్నారు. సమాజ అభివృద్ధికి పాటుపడాలి: సమాజ అభివృద్ధికి అందరు పాటుపడాలని కేవలం అధికారుల తోనే కాకుండా ప్రజలందరి సమిష్టి కృషితో సమాజం అభివృద్ధి చెందుతుందని గవర్నర్ జిష్ణు అన్నారు. కరీంనగర్లో కవులు, కళాకారులకు విద్యావేత్తలకు కొదవ లేదన్నారు. వారి సేవలను జిల్లా అధికారులు ఉపయోగించుకోవాలన్నారు. సమాజంలో సమస్యల పరిష్కారానికి సమర శంఖం పూరించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,

ఐ.టి లే కాకుండా మనవీయా కోణంతో పని చేయాలన్నారు. వందేమాతరం గీతం జాతిని ఉర్రూతలు ఊగించిందని తెలిపారు. నేటితో వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తవడం దేశం గర్వించదగ్గ విషయమన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో తాను విస్తృతంగా పర్యటిస్తున్నానని తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైన రాష్ట్రంగా వెలుగొందుతుందని తెలిపారు. తెలంగాణ ఘనమైన వారసత్వ సంపదతో సంస్కృతికి సంప్రదాయాలతో వెలసిల్లుతున్నదని పేర్కొన్నారు. భారత్ ను అజయ శక్తిగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,సిపి గౌస్ ఆలం,అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు ఆర్డీవోలు కే మహేశ్వర్,రమేష్ బాబు,జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## 100 కోట్ల ప్రభుత్వ భూ వివాదం

## కబ్జానా.. కొనుగోలా...?

### (మొదటి పేజీ తరువాయి..)

,పట్టణవాసులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోవడంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇట్టి భూకబ్జాను తెరపైకి తెచ్చి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేయడంతో జగిత్యాల జిల్లాతో పాటు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. ఈ భూ వివాదంస్పందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఈ భూ వివాదంపై విచారణ చేపట్టాలని అదనపు కలెక్టర్ తో పాటు ఆర్డిఓ తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్ తో కమిటీ వేసి పూర్తిస్థాయిలో అన్ని రికార్డులు పరిశీలించి త్వరగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కాగా జగిత్యాల పట్టణం, జగిత్యాల మున్సిపాలిటీగా 1952 సంవత్సరంలో ఆవిర్భవించబడింది. అదే సంవత్సరంలో పట్టణ పరిసర ప్రాంత ప్రజల సౌకర్యాల కోసం పట్టణం లో పెట్రోలు, డీజిల్, కిరోసిన్ అమ్మేవారు ఎవరూ లేరు. సమయంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో గల కొంత భూమిని లీజుకు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. దీంతో పట్టణానికి చెందిన దారం వీర మల్లయ్య 20 గుంటల భూమిని లీజుకు తీసుకొని కంపెనీ పెట్టుటకు ముందుకు వచ్చి లీజుకు తీసుకున్నారు. మున్సిపాలిటీ వారు 138 సర్వే నెంబర్ లో ఖి20గుంటలఖి స్థలాన్ని కటాయించారు, అందులో నాలుగు గుంటలు పెట్రోలు డీజిల్ కిరోసిన్ అమ్మకానికి లీజుకి ఇవ్వగా ,16 గుంటలు వారి సొంత అవసరాలకు లీజుకు తీసుకున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. ఒక సంవత్సరం అనంతరం195354 కాస్రా పహాణిలో జగిత్యాల మున్సిపాలిటి పట్టాదారుడి కాలంలో దారం వీరమల్లయ్య అనుభవదారుడి గా చూపారు. 195859 పహణిలో మాత్రం దారం వీరమల్లయ్య పట్టాదారుడిగా చూపారు అని పలువురు ఆరోపిస్తున్నారు. "కిబాల" ద్వారా వచ్చినట్లు పట్టాదారు కాలంలో తెలుస్తుంది 195859 సంవత్సరం,,లో పహణిలో సర్వేనెం. 138 ని రెండు డివిజన్లుగా చేశారు. సర్వే నెం.138+అ, డివిజన్లో 13.19 ఎకరాల భూమిని మున్సిపల్ లోకల్ ఫండ్ " యజమానిగా, 138+ఆ డివిజన్లో దారం వీరమల్లయ్య 25 గుంటల భూమికి పట్టాదారుడిగా చూపారు. తరువాత 1976 77 సంవత్సరంలో పహణీలో దారం వీరమల్లయ్యకు 20గుంటల స్థలం ఉన్నట్లు చూపారు. 1975 సంవత్సరం లో దారం వీరమల్లయ్య మృతి చెందాడు వారి వారసుల పేర్లు 1976 77 సంవత్సరంలో, పహణిలో పట్టాదారు కాలంలో వ్రాయడం పలు అనుమానాలకు తావిస్తోంది. 1952 సంవత్సరంలో కిబాల ద్వారా మున్సిపాలిటీ వద్ద 2,000 రూ,, లకు స్థలాన్ని కొనుగోలు చేసినట్లు చెపుతున్న కీబాలను పరిశీలిస్తే 1952 సంవత్సరంలో అధికారులు సంతకాలు చేసి జారీ చేసినట్లు ఉండగా, పత్రాలు 1958 లో జారీ చేసినట్లు ఉండటం పలు అనుమానాలకు తావిస్తుంది.అక్రమంగా పత్రాలు సృష్టించి నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈకీబాల పత్రం కూడ దారం వీరమల్లయ్య చనిపోయిన తరువాత అంటే 1975 తర్వాత బయటకు రావడంతో రికార్డులు తారుమారు చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. దారం వీర మల్లయ్య బర్మా సెల్ కంపెనీ పేరుతో 20 గుంటల భూమి లీజుకు తీసుకోగా ఈ 20 గుంటల భూమిపై పెట్రోలు, డీజిల్, కిరోసిన్ "బర్మా షెల్ కంపెనీ" వారు యాజమాన్య హక్కును నిరూపించు పత్రంలను సమర్పించ కోర్టు గతంలోనూ కోరింది. ఈ భూమి ని పురపాలక సంఘం వద్ద నుండి పైలు నెం. 315, 1952 జూలై 2న కొన్నట్లుగా దరఖాస్తు మాత్రమే ఇచ్చారు కాని ఏ విధమైన పత్రాలు సమర్పించ లేదు అని తెలిసింది తిరిగి 1964 స,,లో దుకాణ సముదాయాలు నిర్మాణం కొరకు మున్సిపల్ వారికి పర్మిషన్ కొరకు దరఖాస్తు పెట్టుకోగా, అభ్యంతరాలు రావడం తో పురపాలక సంఘం వారు కమిటి వేయగా . కమిటి విచారణ జరిపి 1964 జులై 23న నిర్మాణ ఉత్తర్వులను నిలుపుదల చేయాలని ఉత్తర్వులు జారీ చేసారని తెలిసింది కాని, ఉత్తర్వులను బేఖాతరు చేసి అక్రమంగా దుకాణ సముదాయా లను నిర్మించారని పలువురు ఆరోపిస్తున్నారు.1ఈ తీర్పును హైకోర్టు సింగిల్ బెంచ్ జడ్జి ఇవ్వగా తిరిగి దారం వీర మల్లయ్య కుటుంబ సభ్యులు డివిజన్ బెంచ్ కు ఆశ్రయించగా 2008 డిసెంబర్ 16న ఆక్రమణ దారులను ఫట్టాదారులుగా గుర్తించ లేమని, మున్సిపల్ వారు ఆక్రమణ దారులను దిగువ సివిల్ కోర్టులో యాజమాన్య హక్కులను నిరూపించుకోవాలని తెలిసి చెప్పినట్టు తెలిసింది. మున్సిపల్ అధికారులు పట్టణానికి నడిబోడ్డున ఉన్న 20 గుంటల స్థలంలో కేవలం 4ఖిగుంటల స్థలంలో బంక్ నడుపుతూ మిగిలిన స్థలంలో 16 గుంటలలో దుకాణ సముదాయాలను నిర్మించిన వాటికి ఇంటి నెంబర్లు కేటాయించి ఫన్నులు వసూలు చేయడం వీరు పనితీరు ఎంతవరకు అర్థమవుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గతంలో 1964లో దుకాణ సముదాయాల నిర్మాణాలుచట్ట విరుద్ధం అని మున్సిపాలిటీ వారే నోటీస్ లిచ్చి ఎటువంటి కూల్చివేతలు చేయకుండా తిరిగి మొన్నటికి మొన్న మున్సిపాలిటీ ఆస్తి అని తెలిసి కూడ 2019 లో తిరిగి మంచాల రామేశం పేరు మీద ఫైల్ నెంబర్ 3009/డబ్ల్యూ/2/2019/1125 ద్వారా ఇంటి అనుమతి కొరకు దరఖాస్తు 2019 డిసెంబర్ 12న రోజున చేసుకోగా2020 జనవరి 29 రోజున పర్మిషన్ ఇవ్వడం అదికారులు ఎంతవరకు అవినీతి కి పాల్పడ్డారని పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు జగిత్యాల పట్టణంలోని నడివుడ్డున ఉన్నటువంటి ఆక్రమించుకో వడంపై మాజీ మంత్రి జీవన్ రెడ్డి అగ్రహం వ్యక్తం చేయడంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేక రాసిన విషయం తెలిసింది. స్పందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ 20 గుంటల భూమి వివాదం పై వెంటనే కమిటీ వేసి స్పెషలాఫీసర్ గా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ సభ్యులుగా ఆర్డీవో మధుసూదన్ అర్బన్ తాసిల్దార్ రామ్మోహన్ మున్సిపల్ కమిషనర్ స్పందనను నియమించి వెంటనే పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించి నివేదిక సమర్పించాలని తెలిపిన విషయం తెలిసింది కాగా ఇట్టి భూమి కబ్జాపై పట్టణవాసులు ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం చేస్తూ ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.. జగిత్యాల మున్సిపాలిటీ నిరక్ష ్య ధోరణి వల్ల తో"100 కోట్ల" విలువ చేసే ప్రభుత్వ భూమినిలీజ్ కుతీసుకున్న వ్యక్తుల చేతులోకి వెళ్ళి దానిని వారసులమని ఆస్తి పంపకాలు చేసుకొని అమ్మకాలు కూడ చేసుకొని, ఉన్నటువంటి ఆక్రమణదారులు ప్రభుత్వ ఆస్తిపైనా అనేక కోట్లు" సంపాదిం చుకుంటున్న చూస్తూ నిమ్మకుండటం మున్సిపాలిటిఅధికారులు పాలకవర్గం ప్రజాప్రతినిధులు చూస్తూ ఊరుకోవడం ఎంతవరకు సమంజసమని పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని పట్టణ నడి ఒడ్డున ఉన్న ఇరవై గుంటల భూమి , సుమారు100కోట్ల భూమిని స్వాధీనం చేసుకొని ప్రజల సౌకర్యార్థం వినియోగించుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు

**ప్రభుత్వ ,,ప్రజల ఆస్తి కాపాడడం కోసం తీవ్ర ప్రయత్నం చేశాం : జి.ఆర్ దేశాయ్ మాజీ మున్సిపల్ చైర్మన్ జగిత్యాల మున్సిపాలిటీ..**

2000 సంవత్సరం నుండి 2005 సంవత్సరం మున్సిపల్ చైర్మన్గా పనిచేసిన సమయంలో జగిత్యాల కొత్త బస్టాండ్ లో గల 138 సర్వేనెంబర్ 20 గుంటల స్థలం దారం వీర మల్లయ్య లీజు తీసుకొని ఆక్రమించుకున్నట్లు తెలియడంతో పేపర్లు మొత్తం పరిశీలించి , కిబాలా అనే ఉర్దూ పత్రం ను ట్రాన్స్లేట్ చేయగా ఆ పేపర్లు 1958లో తయారు చేసిన పేపర్ గా1952 సంవత్సరంలో భూమిని కొనుగోలు చేసినట్లు తప్పుగా ఉన్నదని తప్పుడు పత్రాలను తెలియడంతో ,దారం వీర మల్ల య్య కుటుంబ సభ్యులు కోర్టుకెళ్లి ఇంజెక్షన్ ఆర్డర్ తెచ్చుకు న్నారని, భూమి స్వాధీనం కోసం తీవ్ర ప్రయత్నాలు చేశామని అప్పుడే మా పాలకవర్గం సమయం అయిపోయింది అన్నారు

**భూ కబ్జా చేశారని పాలకవర్గం తీర్మానం చేశాం : ఏ సి ఎస్ రాజు మాజీ కౌన్సిలర్ బిజెపి ఫ్లోర్ లీడర్ , జగిత్యాల,మున్సిపాలిటీ..**

జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ గా 1995 నుండి 2000 సంవత్సరాల వరకు పనిచేశానని ఆ సమయంలో 138వ సర్వేనెంబర్ లో గల 20 గుంటల భూమిను దారం వీర మల్ల య్య కుటుంబ సభ్యులు లీజుకు తీసుకొని తప్పుడు పత్రాలు సృష్టించి స్వాధీనం చేసుకున్నారని తెలియడంతో మున్సిపల్ పాలకవర్గం కమిటీ వేసి కొని 20 గుంటల స్థలాన్ని కొలిచి తీర్మా నం చేసిన అనంతరం నివేదికను మున్సిపల్ చైర్మన్ కమిషనర్ అందజేశామని పేర్కొన్నారు. భూమి స్వాధీనం చేసుకోవడానికి తీవ్ర ప్రయత్నం చేశామని పాలకవర్గ సమయం తో ఏమి చేయలేకపోయాను అన్నారు.

**గతంలోనే భూమి స్వాధీనానికి తీవ్ర ప్రయత్నం చేశాం.. గాజుల నగేష్ మాజీ కౌన్సిలర్ జగిత్యాల మున్సిపాలిటీ..**

138 సర్వేనెంబర్ 20గుంటల స్థలం అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని స్థలాన్ని ప్రభుత్వానికి అప్పజెప్పడానికి తీవ్ర ప్రయత్నం చేశామని 1995 నుండి 2000 సంవత్సరం వరకు పాలకవర్గం ఉన్న సమయంలో ఒక కమిటీ వేశామని ఆ కమిటీలో ఏసీఎస్ రాజు గాజులు నగేష్ నాగుల కిషన్ అసిపోద్దిన్ నయీమ్ సత్తిరెడ్డి ఆరుగురం కలిసి ఆ భూమి పత్రాలు పరిశీలించడంతోపాటు ఆ పెట్రోల్ బంకు ప్రాంతం 20 గుంటల స్థలాన్ని కొలిచి తప్పుడు పత్రాలతో భూ అక్రమణం చేసుకున్నారని తీర్మానం చేసి పాలకవర్గానికి అందజేశామని పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సేవలు అందేలా చర్యలు

### (మొదటి పేజీ తరువాయి..)

శ్రీ హర్ష ఆదేశించారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో రోగులకు మంచి వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని సందర్శించి వైద్య బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో అక్టోబర్ నెలలో 240 ప్రసూతులు నిర్వహించిన నేపథ్యంలో !!ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య అధికారులు, ఆసుపత్రి గైనకాలజిస్టులు, ఓపి, తదితర సిబ్బందిని కలెక్టర్ సన్మానించారు. చిన్నపిల్లల వైద్య చికిత్స నిమిత్తం అవసరమైన పరికరాలకు నిధులు సమకూర్చడం జరుగుతుందని, అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని !!కలెక్టర్ !!ఆదేశించారు. ఆసుపత్రిలోని !!ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమయ పాలన తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల నుంచి ఎట్టి పరిస్థితుల్లో డబ్బులు తీసుకోవడానికి వీలు లేదని, డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిజిహెచ్ లో పని చేసే ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఐడీ కార్డులు జారీ చేయాలని అన్నారు. ఆసుపత్రి సెక్యూరిటీ పేషేంట్, పేషేంట్ సహాయకులతో !!అమర్యాదగా !!ప్రవర్తిస్తున్నట్లు తెలుస్తుందని, ఈ పద్ధతి మార్చుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, !!వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, ఆర్ఎంఓ డాక్టర్ రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జనరల్ ఆస్పత్రిలో నిర్లక్ష్యం

### (మొదటి పేజీ తరువాయి..)

వివరణ కోరగా"డాక్టర్ లాంగ్ లీవ్లో ఉన్నారు, విషయాలు డిఎంహెచ్వో పరిధిలో ఉన్నాయి" అంటూ నిర్లక్ష్యపుగా సమాధానం చెబుతూ నా రూటే సపరేటు ఇదివరకు సూపర్నెంట్లు వరకే వలె ప్రతి విషయంపై నేను స్పందించను మీకు సమాధానం చెప్పవలసినంత అవసరం నాకు లేదు మీరు నన్ను ఎవరైనా అడిగే స్థాయి లేదు డిఎంహెచ్వో దగ్గరికి పో అక్కడ నీకు కావలసిన సమాచారం వస్తది అని ఉచిత సలహాలు ఇవ్వడం ఆశ్చర్యానికి గురిచేసింది . నిత్యం ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా పనిచేసే జర్నలిస్టుల పట్ల ఎంత నిరక్ష ్యంగా వ్యవహరించే సూపర్డెంట్ రోగుల పట్ల మరి ఎంత నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారు అర్థం చేసుకోవచ్చని ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఫిజియోథెరపీ విభాగానికి సంబంధించిన సుమారు ఐదు లక్షల విలువైన పరికరాలు ఉపయోగించకపోవడంతో మూలకు చేరినట్లు సమాచారం. ప్రస్తుతం ఒక్క పురుష ఫిజియోథెరపిస్ట్ మాత్రమే బాధ్యతలు నిర్వహిస్తూ భారాన్ని మోస్తున్నట్లు తెలుస్తోంది.మహిళా రోగులు చికిత్స కోసం వచ్చి మహిళా డాక్టర్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు,అవసరమైన సేవలు అందక ఇబ్బందులు ఎదుర్కోవడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.ఈ నేపథ్యంలో జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ రజిత మాట్లాడుతూ !!"సంబంధిత మహిళా డాక్టర్ రెండు నెలల లాంగ్ లీవ్ అనంతరం కూడా హాజరుకాకపోవడంతో రిమూవల్ ప్రక్రియ ప్రారంభించాం.కలెక్టర్కు నివేదిక పంపి త్వరలోనే కొత్త డాక్టర్ నియమిస్తాం.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.జిల్లా ఆస్పత్రిలో ఫిజియోథెరపీ విభాగం స్తబ్దం!"సూపరింటెండెంట్ సమాధానం దాటవేతగా? రోగుల బాధలు పెరిగినవే!"స్త్రీ రోగుల,వయోవృద్ధులకు ఇబ్బందులు - పరికరాలు మూలకు!"లాంగ్ లీవ్ - ఆస్పత్రి సేవలు లాక్!"డాక్టర్ హాజరు లేక సిరిసిల్ల రోగులు అవస్థలు

# ఘనంగా ఎన్టీపీసీ రామగుండం - 51వ రైజింగ్ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



పవర్ రంగంలో దేశాన్ని అగ్రభాగాన నిలిపిన ఎన్టీపీసీ రామగుండం యూనిట్ 51వ రైజింగ్ డే ఉత్సవాలను ఘనంగా జరుపుకుంది. శుక్రవారం కాకతీయ ఆడిటోరియం లో జరిగిన ఈ వేడుకల్లో ఉద్యోగులు, అధికారులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం జీఎం అధికార నివాస సముదాయం దగ్గర విశాల స్థాయిలో వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు. పచ్చని భూమి–పవిత్రమైన గాలి కోసం ఎన్టీపీసీ తీసుకుంటున్న హరిత ప్రయత్నాలకు ఇది ప్రతీకగా నిలిచింది. ప్రధాన కార్యక్రమానికి ఆర్‌టీ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజర య్యారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి రైజింగ్ డే కేక్ కోసి, బెలూన్లు ఆకాశంలో వదిలారు. అనంతరం విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఉత్సవ



సభలో మాట్లాడుతూ సమంత మాట్లాడుతూ,"ఎన్టీపీసీ రామగుండం దేశానికి గర్వకారణం. ఐదు దశాబ్దాలుగా ఆవిష్కరణ, స్థిరత్వం, సామాజిక బాధ్యత దిశగా అడుగులు వేస్తూ అద్భుతమైన ప్రయాణం సాగిస్తోంది," అని పేర్కొన్నారు. టీమ్ రామగుండం కృషి, నిబద్ధతను ప్రశంసించారు. వేడుకల ముగింపులో ధన్యవాద సభ నిర్వహించి, అనంతరం సిఎమ్డీ గుర్దీప్ సింగ్ నోయిడా నుండి ఇచ్చిన కార్పొరేట్ రైజింగ్ డే ప్రసంగాన్ని అధికారులు, సిబ్బంది లైవ్ వెబ్‌కాస్ట్ ద్వారా వీక్షించారు. ఈ వేడుకలతో ఎన్టీపీసీ రామగుండం ఐక్యతా స్ఫూర్తి, సేవా దృక్పథం, పర్యావరణ చైతన్యాన్ని మరోసారి ఆవిష్కరించింది.

## జాతీయ గేయం వందేమాతరానికి 150 సంవత్సరాలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న బంకింఛంద్ర చటర్జీ రచించిన ఈ అద్భుతమైన వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వందేమాతర గీతాలాపన కార్యక్రమం గోదావరిఖని కళ్యాణ్ నగర్ వ్యాపార సంస్థలు, డాక్టర్లు. మొబైల్స్ షాప్స్ వాళ్ళు, బుక్ స్టాల్స్ వ్యాపారులు తదితరులు జాతీయ గీతా భాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ, పతంగి రవి మాట్లాడుతూ ..భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలంలో జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. మన గర్వం, గౌరవం, ఉమ్మడి గుర్తింపును పెంపొందిస్తూ మనందరికీ ఐక్యం చేస్తున్న జాతీయ గేయాన్ని గౌరవించేందుకు.. దేశభక్తి, కృతజ్ఞతకు సమష్టి ప్రతీకగా ఈ కార్యక్రమాలలో దేశ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ఆటో బోల్తా.. తప్పిన పెనుప్రమాదం

ప్రభాతవార్త కొనరావుపేట



అధికారుల నిరక్ష్యంతో రోడ్డు నిలిచిపోయి ప్రమాదాలకు దారితీ స్తున్నాయి కొనరావుపేట మండలం శివ గళపల్లె అక్క పెల్లి గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రోడ్డు ప్రమాదకరంగా మారింది శుక్రవారం లో ఆటో బోల్తా పడి డ్రైవర్ కు గాయాలయ్యాయి గతంలో కూడా ఈ రోడ్డుపై నుండి ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడ్డారుఈ రోడ్డుపై ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు ప్రమాదాలు జరిగి ప్రాణం నష్టం జరగకముందే అధికా రులు స్పందించి రోడ్డును బాగు చేయాలని శవంగల పల్లె గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పునర్నిర్మాణానికి శ్రీకారం

– లబ్ధిదారుల కల నిజం చేస్తున్న ఎమ్మెల్యేరాజ్ ఠాకూర్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ప్రజల ఇళ్ల కలను సాకారం చేయడంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరో అడుగు ముందుకేశారు. ఆయన ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మార్గదర్శకత్వంలో అంతర్గాం మండలంలో ఇందిరమ్మ ఇల్లు పథకంలో లబ్ధిదారుల గృహ నిర్మాణ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందిరమ్మ పథకంలో ఇల్లు నిర్మించుకోలేని లబ్ధిదారుల కోసం రోల్ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఇళ్లు కట్టే పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆధునిక నిర్మాణ విధానంపై అవగాహన కల్పిస్తూ డెమో వీడియో ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మనాలి ఠాకూర్ లబ్ధిదారులను సందర్శించి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ "ప్రతి కుటుంబానికి స్వంత ఇల్లు కలిగడం రాజ్ ఠాకూర్ గారి ప్రాధాన్య లక్ష్యం. ప్రజల అవసరాల పరిష్కారంలో మా ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ముందుంటారు," అని ఆమె తెలిపారు. తరువాత సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతర్గాం గ్రామంలో ఉత్సవ వాతావరణం నెలకొంది.

## వందేమాతరం గీతం దేశభక్తికి శాశ్వత ప్రతీక

ఎంపీడీవో స్మిగ్ధ రెడ్డి

ప్రభాతవార్త కొనరావుపేట



వందేమాతర గీతం దేశభక్తికి శాశ్వత ప్రతిక ఆని ఎంపీడీవో స్మిగ్ధ రెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వందేమాతరం గీతం రచించబడి 150 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాల యంలో పంచాయతి కార్యదర్శులు సిబ్బంది గీతాలాపన చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉత్సాహభరితంగా ఈ వేడుకలుజరుపుకుంటున్నారు అని, బంకిమ్ చంద్ర చటర్జీ 1875 లో రచించిన ఈ గీతం స్వాతంత్ర్యసమరయోధులకు ప్రేరణనిచ్చింది అని. "వందే మాతరం" అనే మంత్రం అప్పటి యువతలో దేశభక్తిని రగిలించింది అని, ఈ గీతం భారత జాతీయోద్యమానికి ఆత్మగా నిలిచింది అని. ఇది కేవలం ఒక పాట కాదు ఇది దేశప్రేమ, త్యాగం, ఐక్యతలకు ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపరిండెంట్ శంకర్ రెడ్డి ఎంపీఓ పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నరు.

## గోల్డ్ మెడల్‌లు అందుకున్న అక్క చెల్లెలు

చందుర్తి నవంబరు 7: ప్రభాత వార్త





ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు చదువులో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ లు అందుకున్నారు. చందుర్తి మండలం లింగం పేట గ్రామానికి చెందిన కాదాసు సుగుణ లింబాద్రి ల కుమార్తెలు నర్మద, నీరజ అనే ఇద్దరు అక్క చెల్లెలు అగ్రహారం కళాశాలలో 202022 విద్యా సంవత్సరంలో తెలుగులో ఎంప పూర్తిచేశారు. నర్మద ఎం ఏ తెలుగులో హైయెస్ట్ మార్క్స్, ఆధునిక కవిత్వం, వ్యాకరణం భాష చరిత్ర, ఆధునిక సాహిత్య విమర్శ అనే అంశంలో నాలుగు బంగారు పతకాలు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది. నీరజ జానపద విజ్ఞానం అనే అంశంలో అత్యధిక మార్కులు సాధించారు. కరీంనగర్ శాతవాహన యూని వర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అక్కాచెల్లెళ్లిద్దరూ బంగారు పతకాలను అందుకున్నారు. గోల్డ్ మెడల్ లు అందుకున్న అక్కాచెల్లెళ్ల ను మండల ప్రజలు అభినందించారు.

## నేరాలు-దారుణాలు

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల సీజ్..ఇరువురి రిమాండ్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని వల్లంపట్ల గ్రామ శివారులో ఉన్న ఒర్రె నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు స్థానిక ఎస్ ఐ అశోక్ శుక్రవారం పేర్కొన్నారు. గురువారం రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలించడానికి సిద్ధంగా ఉన్న రెండు ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించామన్నారు. డ్రైవర్ మరియు యజమానులైన కొండికొప్పుల రాజు మరియు కొండికొప్పుల ప్రవీణ్ లపై కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పొత్కపల్లి పాఠశాలకు టీవీ బహుమానం

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న యేబూషి సతీష్ కుమార్ యొక్క ప్రియమైన శిష్యుడు అమెరికా నుండి టీవీ ని బహుమతిగా పంపించగా దానిని మండల విద్యాధికారి వై రమేష్ చేతుల మీదుగా టీవీని పాఠశాలకు అందజేశారు ఇది గురుశిష్యుల బంధానికి ప్రతీక అని ఇలా ప్రభుత్వ పాఠశాలపై ఇష్టంతో గురువు పై భక్తితో టీవీ ని పంపించినందుకు పాఠశాల బృందం శిష్యునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రాధా రాణి, కరుణాకర్ , మిర్జా సైఫ్ పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఎంపీడీవో కార్యాలయంలో వందేమాతంగీతాలపన

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఎంపిడివో కార్యాలయం ఆవరణలో వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పద్మజ, తహసీల్దార్ స్వర్ణ, ఎంపిఓ సూరి, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చందుర్తిలో వందేమాతరం గీతాలాపన

చందుర్తి నవంబర్ 7 ప్రభాతవార్త



దేశ స్వతంత్ర ఉద్యమ కాలంలో జాతీయ కవి బకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవ త్సరాలు పూర్తి చేసుకున్నందున చం ద్రదుర్తి మండల పరిషత్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్ లో శుక్రవారం సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాధ, ఎస్సై రమేష్, ఎంపీఓ ప్రదీప్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రమాదేవి, పోలీస్ సిబ్బంది, ఉపాధి హామీ, కార్యాలయ సిబ్బంది వందేమాతరం గీతాపాలన చేశారు.

## తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జెఏసి ఉమ్మడి జిల్లా చెర్మన్‌గా తుల్లా నాగరాజు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జెఏసి ఉమ్మడి జిల్లా చైర్మన్‌గా తూల్లా నాగరాజు నియమితులయ్యారు. గురువారం కరీంనగర్‌లో గల లక్ష్మీ ్ర సాయి బాంకెట్ హాల్‌లో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి, కన్వీనర్ సాయిల్, చంద్రా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. జెఏసి ఉమ్మడి జిల్లా చైర్మన్‌గా తూల్లా నాగరాజు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీల నిర్మాణం పూర్తి కాగానే ఆందోళనలను ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వే

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వే నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో నగర ఇన్‌ఛార్జి కమిషనర్ జే.అరుణశ్రీతో కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి, సర్వే ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలలో రామగుండం ఉందని, పట్టణాలు, గ్రామాలలో ప్రజల ఉపాధి, స్థితిగతులపై సర్వే చేసినట్లు తెలిపారు. ప్రజల ఉపాధి స్థితిగతులపై నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా రామగుండం పట్టణంలో సర్వే ప్రారంభించామని చెప్పారు. తొలుత సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ప్రత్యేక ట్యాబ్ ద్వారా 12 కుటుంబాలను ఎంపిక చేస్తామన్నారు. ఇందులో కుటుంబ యజమాని పేరు, సభ్యుల వివరాలు, విద్యార్హతలు, వృత్తి విద్య కోర్సులు, స్వయం ఉపాధి తదితర అంశాలు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ మారుపతి ప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శంకర్ రావు, మున్సిపల్ వార్డు ఆఫీసర్ సంతోష్ కుమార్, బిల్ కలెక్టర్ ఉమా రాణి, మెప్మా సెక్షన్ ఆర్‌పి భాగ్యలక్ష్మి ్ర తదితరులున్నారు.

## భారతదేశాన్ని ఏకతాటి పైకి తెచ్చిన గేయం వందేమాతరం

-- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్



**కమలాపూర్, ప్రభాత వార్త:** బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకతాటి పైకి తెచ్చిన మహోజ్వల మంత్రం వందేమాతరం అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1875 నవంబర్ 7న బంకించంద్ర చటర్జీ ఈ గీతాన్ని రాశారని, ఆయన ఈ గీతంతో దేశ పౌరులు స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేశారని, ఆ పోరాటంలో ఎంతో మంది ప్రాణాలను త్యాగం చేశారని కొనియాడారు. వందేమాతరం వచ్చి 150 ఏళ్ళు కావడం గర్వించదగ్గ విషయమని అన్నారు. దేశం బాగు కోసం మా బాధ్యతగా వైద్యవృత్తిలో అనేక సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భానుచందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 15, 16న పెద్దపల్లిలో జరుగనున్న సిఐటియు జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు పిలుపునిచ్చారు. మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలో కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. రెండు రోజులపాటు జరిగే మహాసభల్లో జిల్లాలోని 30రంగాలు, 14మండలాలు, జిల్లాలోని మున్సిపల్, గ్రామపంచాయతీ, అంగన్వాడీ, ఆశ, సింగరేణి ఉద్యోగులు, హమాలి బిల్డింగ్, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్, ఎన్టిపిసి, సింగరేణి, ఆర్ఎఫ్‌సిఎల్, రైల్వే, విద్యుత్తు రంగాలలోని కాంట్రాక్టు కార్మికులు, రైస్ మిల్ ఆపరేటర్లు సంఘం, డ్రైవర్లు సంఘం, పంపు హౌస్ కార్మికుల సంఘం తో పాటు కాంట్రాక్టు కార్మిక సంఘాల నుంచి సుమారు 1000 మంది ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. నిరంతరం కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు మహాసభల జయప్రదానికి ఆర్థిక, సహాయ సహకారాలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, కోశాధికారి ఎం.రామాచారి, ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, తుంగపిండి మల్లేష్, గుండు కనకయ్య, ముత్తునూరి సంపత్, బి.అశోక్, డి.శ్రీనివాస్ తదితరులున్నారు.

## మైసమ్మ గుళ్ళ కూల్చివేత... పై బిజెపి ఆందోళన

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని నగరంలో గత రెండు రోజుల క్రితం మైసమ్మ గుళ్ళ కూల్చివేత పై భారతీయ జనతా పార్టీ భగ్గుమంది.హిందూ ధార్మిక సంఘాలు, కుల సంఘాలు, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ఐక్యవేదికగా ఉద్యమ కార్యచరణ ప్రకటించారు. గోదావరిఖనిలో నాలుగు గంటల పాటు జరిగిన శాంతియుత ఆందోళనకు సామాన్య జనం సైతం కదిలివచ్చింది. వద్దురా నాయనా.. కాంగ్రెస్ పాలన అంటూ పెద్ద పెట్టున నినదించింది. కోర్టు ఆర్డినెన్స్ ప్రకారమే కూల్చారంటూ జనహిత పేరుతో సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఓ వ్యక్తి రోడ్డు మీదకు వచ్చి ఆ ఉత్తర్వులు చూపించాలనీ, లేదంటే బడితపూజ తప్పదంటూ హెచ్చరించింది.ముందుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఉదయం 10 గం.లకు సమావేశమైన ఐక్య వేదిక నాయకులు భారీ ర్యాలీగా రామగుండం కార్పొరేషన్ కార్యాలయంకు చేరుకున్నారు. అప్పటికే కార్యాలయం అన్ని ద్వారాలను పోలీసులు మూసివేశారు. దాంతో కార్యాలయం బయట బైఠాయించి పెద్ద పెట్టున నినాదాలు చేశారు. పలుకుల సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ రామగుండంకు ఎమ్మెల్యే ఎవరో అర్థం కావడం లేదనీ, ఆయన అనుచర వర్గమంతా తామే ఎమ్మెల్యేలమని చెప్పుకుంటూ ఏది కనిపిస్తే అది కూల్చివేయడం ఏమిటని వేదిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.2009లో సుప్రీంకోర్టు ఆర్డినెన్స్ నం.262 ప్రకారం ట్రాఫిక్ కు అంతరాయం కలిగే ప్రదేశాల్లో ఉన్న మందిరాలను ప్రజలతో చర్చించాకే నిర్ణయం తీసుకోవాలని చెబుతుందనీ, కానీ రామగుండంలో మాత్రం తానే కోర్టు అన్న విధంగా స్థానిక ప్రజాప్రతినిధి వ్యవహరించడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం అభివృద్ధికి ఒక్క పైసా కూడా తీసుకరాకుండా సింగరేణి, ఎన్టీపీసీ సంస్థలతో బలవంతంగా సీఎస్ఆర్ నిధులను ఖర్చు చేయించి తానే ప్రభుత్వం నుంచి తీసుకవస్తున్నట్లు ఫోజులు కొట్టడం ఏమిటని ప్రశ్నించారు. కార్తీక పౌర్ణమి రోజున అర్ధరాత్రి దాటాక జనం నిద్రిస్తున్న సమయంలో మైసమ్మ గుళ్లను కూల్చివేయడం బాధాకరమన్నారు.కలెక్టర్ వచ్చి వెంటనే కమిషనర్ ను సస్పెండ్ చేయాలని పట్టుబట్టారు. కలెక్టర్ కు ఫోన్ చేయగా మీటింగ్ లో ఉన్నాడని చెప్పడంతో అనంతరం రాజీవ్ రహదారి వద్దకు ర్యాలీగా చేరుకొని అక్కడ గంట పాటు మండుటెండలో బైఠాయించారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక నాయకులు కొండపర్తి సంజీవ్, కోమళ్ల మహేశ్, కౌశిక హరి, కందుల సంధ్యారాణి, మేకల గోపాలకృష్ణ యాదవ్, పిడగు కృష్ణ, సుల్వ లక్ష్మీ ్ర నరసయ్య, అయోధ్య రవీందర్, సంపత్, కట్టా సురేష్ భవాని, వెంచర్ల మహేష్ తో పాటు వందల సంఖ్యలో బీఆర్ఎస్, బీజేపీ, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం కాలయాపనపై యూనియన్ నాయకులు ఆగ్రహం

గోదావరిఖని ,ప్రభాతవార్త:





....అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయాన్ని శుక్రవారం హైదరాబాద్ మార్క్స్ భవన్ లో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ నేతృత్వంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ముఖ్యంగా చర్చించారు.సభలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, కార్యదర్శి ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన వాగ్దానాలను ప్రస్తుతం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలులో పెట్టలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం కనీస వేతనాలు పెంపు వెంటనే చేయాలి, లేదంటే పరిస్థితి మరింత కష్టతరమవుతుందని హెచ్చరించారు.సభలో ఇతర రాష్ట్ర కమిటీ సభ్యులు, కార్యదర్శులు, ఇటువంటి కార్మికుల సమస్యలపై మెరుగైన చర్యలకు ఆహ్వానం పలుకారు. రాష్ట్ర ఆఫీస్ బేరర్లలో అరుణ అక్క, జనార్ధన్, అనురాధ, భూమన్న, జె సీతారామయ్య, గంట నాగయ్య, ఆకుల వెంకన్న, శివాజీ, కామ్రేడ్ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళా సాధికారత

కమలాపూర్, ప్రభాత వార్త:



మహిళా సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలు అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసమే ఉల్లాస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని డిపిఎం పద్మప్రియ అన్నారు. డిఆర్డీవో సెర్ప్ ఆధ్వర్యంలో సాయి కృప మండల సమైక్య కార్యాలయంలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమంలో గ్రామైక్య సంఘం అధ్యక్షులు వివోఏ లకి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఎం పద్మ ప్రియ మాట్లా డుతూ... మహిళా తన కుటుంబాన్ని, ఆరోగ్యాన్ని ఆర్థికంగా క్రమశిక్షణతో నడుపుకుంటూ జీవనోపాధి సాధిస్తుందని, చదువుతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ప్రతి కుటుంబంలో ఉన్న 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి మహిళ చదువు నేర్చుకోవాలని, నగదు లావాదేవీలు జరపకుండా ఆన్‌లైన్ చెల్లింపు చేయడానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు మహేందర్, కుమారస్వామి, మౌనిక, శ్రీదేవి, సదాలక్ష్మి, జ్యోతి, సిఆర్పీలు కవిత, రమ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కళా ఉత్సవ పోటీలలో ద్వితీయ బహుమతి

**కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త** కాటారం మండలంకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు ఈ .ఓం రెడ్డి , దుర్గాప్రసాద్ లకు గురువారం హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ 2025 విజువల్ ఆర్ట్స్ గ్రూప్ 2డి ట్రైబల్ టాయ్స్ మేకింగ్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి మరియు 3000 రివార్డు సాధించారు .రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఈ. ఓమిరెడ్డి, బి. దుర్గాప్రసాద్ లను కళాశాల ప్రిన్సిపల్ హెచ్. రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి ,, సంపత్ లు విద్యార్థులను అభినందించారు.

# గుర్తింపు సంఘం వైఫల్యం .. కార్మికుల ఆవేదన

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణలో గుర్తింపు సంఘం విఫలమైందని, యాజమాన్యం తీసుకుంటున్న నిర్ణయాలకు వత్తాసు పలుకుతున్నదని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఉదయం జీడీకే-2 ఇంక్లైన్‌లో అనబోయిన శంకరన్న అధ్యక్షతన జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాజాగా యాజమాన్యం జారీ చేసిన కార్మికుల తొలగింపు సర్క్యులర్‌పై గుర్తింపు సంఘం వ్యవహరించిన తీరును తీవ్రంగా విమర్శించారు. యాజమాన్యం ఏకపక్షంగా సర్క్యులర్ జారీచేసినా, గుర్తింపు సంఘం పత్రికల్లో స్వాగతం పలికినట్లు ప్రచారం చేయడం తప్పు... బాధ్యత నుంచి తప్పించుకోవడమేనని అన్నారు. కౌన్సిలింగ్ పేరిట వేధింపులుఖితారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసిన కార్మికులను కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్‌కి పిలవడం అన్యాయం అని రాజారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతినెల విధుల్లో పాల్గొంటున్నా, ఏదో ఒక నెల డ్యూటీలు చేయలేదని వారిపై మానసిక ఒత్తిడి తెచ్చే విధానాలు కార్మిక వ్యతిరేకమని పేర్కొన్నారు. ఈ విధానం వెంటనే నిలిపివేయాలని, యాజమాన్యం కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయకూడదని ఆయన హెచ్చరించారు. 'సర్క్యులర్ తెలిసీ తెలియనట్టు'తమకు యాజమాన్యం



జారీచేసిన సర్క్యులర్ విషయం తెలియదని గుర్తింపు సంఘం చెబుతుండగా, అదే నాయకులు పత్రికల్లో స్వాగతం పలుకుతున్నామంటూ ప్రకటనలు ఇస్తే, దాని అసలు ఉద్దేశ్యం ఏమిటో ప్రజల ముందు చెప్పాలని తుమ్మల రాజారెడ్డి ప్రశ్నించారు. కార్మికుల సమస్యలపై పోరాటం చేయాల్సిన గుర్తింపు సంఘం యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తోంది అని విమర్శించారు. ఈ సమావేశంలో ఆర్జీవన్ కార్యదర్శి మెండె శ్రీనివాస్, పిట్ కార్యదర్శి అనబోయిన శంకరన్న, సమ్మన్న, కుమార్, మధుబాబు, శ్రీనివాసరావు, జనార్దన్ రెడ్డి, తాళ్ల శ్రీనివాస్, మేదరి కుమార్, శ్రీను, వెంకన్న, సంపత్‌తో పాటు సుమారు 50 మంది పిట్ కమిటీ సభ్యులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

## కోనరావుపేట పోలీస్ స్టేషన్లో వందేమాతర గేయం ఆలాపన

ప్రభాతవార్త కొనరావుపేట



దేశ స్వాతంత్ర ఉద్యమ కాలంలో పోరాటానికి ప్రేరణగా నిలిచి ప్రజల్లో దేశభక్తిని పెంపొందించిన జాతీయ కవి రచయిత బంకిం చంద్ర చటర్జీ 1875 సంవత్సరంలో రచించిన వందేమాతర గేయం నేటికీ 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పోలీస్ స్టేషన్లో వందేమాతరం గేయాన్ని ఆలపించారు ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి ఏఎస్ఐలు లక్ష్మణ్ తిరుమల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి

ప్రభాతవార్త కొనరావుపేట



మొంతా తుఫాన్‌తో పంటల దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు మిరియాల్ కార్ బాలాజీ అన్నారు. కొనరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తుఫాన్ వల్ల నష్టపోయిన వరి పత్తి పంటలు దెబ్బతిన్నాయని అన్నారు అంతేకాకుండా కొట్టుకపోయిన కాజ్వేలను బ్రిడ్జిలను వెంటనే నిర్మాణం చేపట్టారని కోరారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు జింక వెంకటి ముష్టం శ్రీనివాస్ వికాస్ జితేందర్ రెడ్డి విజయ్ తదితరులు ఉన్నారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్థాపక దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక ఆర్‌సీఓఏ క్లబ్ వద్దనున్న బెడెన్ పావెల్ పార్క్‌లో ఘనంగా జరిపారు. కార్యక్రమానికి ఆర్.జి1 ఏరియా పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మొదట రవీందర్ రెడ్డి స్కౌట్స్ అండ్ గైడ్స్ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం అనంతరం స్కార్ఫ్‌లకు ఆవిష్కరణ చేసి వాటిని స్కౌట్స్, గైడ్స్‌కు అందజేశారు. అనంతరం వ్యవస్థాపక దినోత్సవానికి గుర్తుగా ప్రత్యేక స్టిక్కర్లు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ 1950లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభమైన ఈ రోజున ప్రపంచ స్కౌట్స్ వ్యవస్థ స్థాపకుడు బెడెన్ పావెల్ మానవతా సేవలో అద్భుతమైన మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన ప్రేరణతో నిస్వార్థ సేవకు ప్రపంచ వ్యాప్తంగా వేలాది మంది యువతులు, యువకులు ముందువరసలో ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోవర్ స్కౌట్ మాస్టర్లు కె. బుచ్చయ్య, ఎ. దేవేందర్, డి. కుమార్, స్వర్ణలత, లక్ష్మీ కుమారి, రాజయ్య, జి. కుమార్‌తో పాటు సెయింట్ పాల్స్ హైస్కూల్, సింగరేణి పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త:



కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక దీపోత్సవం 17వ రోజు శుక్రవారం జరిగింది. భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంతచార్యులు, భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు, స్వామివారి ఫోటోను అందజేశారు. వారి వెంట సీనియర్‌లు టి.రాజేశ్వర్, గట్టు గౌతమ్, కంఠం చైతన్య, ఆలయ అర్చకులు, వేద పండితులు ఉన్నారు.

## ఏఐ ల్యాబ్ ద్వారా కనీస విద్యా ప్రమాణాల పెంపుకు కృషి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఏఐ ల్యాబ్ ద్వారా కనీస విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఏఎక్స్ఎల్ పాఠశాలల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఏఎక్స్ఎల్ పాఠశాలలో అవసరమైన మేర అదనంగా కంప్యూటర్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులు కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించే దిశగా ఏఎక్స్ఎల్ ల్యాబ్ లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ ల్యాబ్ ద్వారా కనీస విద్యా ప్రమాణాల పెంపుకు కృషి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఏఐ ల్యాబ్ ద్వారా కనీస విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఏఎక్స్ఎల్ పాఠశాలల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఏఎక్స్ఎల్ పాఠశాలలో అవసరమైన మేర అదనంగా కంప్యూటర్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులు కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించే దిశగా ఏఎక్స్ఎల్ ల్యాబ్ లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కేసుల ట్రాకింగ్‌కు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కోర్టు కేసుల ట్రాకింగ్ కు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మం దిరంలో కోర్టు కేసుల ట్రాకింగ్ పై జిల్లా అధికారులకు, తహసి ల్దార్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కోర్టు కేసుల ట్రాకింగ్ కోసం నూతనంగా పోర్టల్ తయారు చేశామని అన్నారు. ప్రతి జిల్లా అధికారి పేరిట లాగిన్ తయారు చేసి కోర్టు కేసులు రెగ్యులర్ ఫాలో అప్ చేస్తూ ట్రాక్ చేసేందుకు వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. సోమవారం నుంచి ఈ వ్యవస్థ పని చేయాలని, కోర్టు కేసుల సంబంధించిన సంపూర్ణ వివరాలు ఈ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, సురేష్,జిల్లా అధికారులు, తహసిల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు బోనాలు

కొనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని బావుసాయిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రామన్నపల్లె గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసాయని గ్రామస్తులు గంగమ్మకు బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఏడు వర్షాలు సమృద్ధి అభివృద్ధి వాగులు వంకలు పొంగిపొర్లి, చెరువులు కుంటలు నిండుకుండలా మారాయని వ్యవసాయానికి ముఖ్య ఆధారమైన సాగు నీరు పుష్కలంగా సమకూరినందుకు గ్రామ సమీపంలోని మూలవాగులో గంగమ్మకు బోనం తీసి, యాటను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నక్క పెద్ద ఎల్లయ్య, బర్కాం నారాయణ,, దేవయ్య, మల్లేశం, కొమురయ్య, రమేష్,పర్వయ్య,ప్రశాంత్ కృష్ణ,బాబు, రాజయ్య,లచ్చయ్య,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు రిచిత్

కొనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రిచిత్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా క్రీడా సెక్రటరీ నరా శ్రీనివాస్ తెలిపారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్17 క్రికెట్‌లో రిచిత్ ప్రతిభ కనబర్చినట్లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. ఈ మేరకు విద్యార్థి రిచిత్‌ను ప్రధానోపాధ్యాయులు షాబుద్దీన్, పీడీ అజయ్‌కుమార్ అభినందించారు.

## అత్యవసర సమయంలో రక్తదానం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందు తున్న అర్చన అనే మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం శుక్రవారం బి పాజిటివ్ రక్తం అవసరం కాగా రక్తదాత కోసం రక్తదాతల సమన్వయకర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ ను పేషంట్ బంధువులు సంప్రదించగా పట్టణానికి చెందిన భోగా నరేష్ ను ఉదయ్ కుమార్ హాస్పిటల్ కు తీసుకవెళ్లి రక్తదానం చేయించారు. నరేష్ ను శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ డాక్టర్ రవి, బ్లడ్ బ్యాంకు సిబ్బంది అభినందించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ లోని శ్రీనగర్ కాలనీలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలతో విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా కిసాన్ సేల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్, మామిడి రాజశేఖర్ రెడ్డి, లోక ప్రతాప్ రెడ్డి, సింగరపు అశోక్,ఇప్పపల్లి గణేశ్, బద్దం సుధాకర్, గోపిడి నరేష్, మొగిలి రాజేందర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హన్మాన్ నగర్ లో నేషనల్ క్యాన్సర్ డే

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం అలాగే వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకల దినోత్సవం పురస్కరించుకొని మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని హనుమాన్ నగర్ లో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయాన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో ఈనెల 11న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణంలో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు క్యాన్సర్ అవేర్నెస్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వందేమాతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు పోలీస్ శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్ హనుమాన్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు బల్మూరి శరత్ రావు, సంకు అశోక్, ద్యావనపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## హెచ్ ఎన్ డి ఎస్ ఆధ్వర్యంలో 150 సంవత్సరాల వందేమాతరం జాతీయగీతం ఆలపన.



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** హనుమాన్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 150 సంవత్సరాల వందేమాతరం జాతీయగీతం ఆలపన వందేమాతరం జాతీయగీత రచయిత బంకిం చంద్ర ఛటర్జీకి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం దేశవ్యాప్తంగా ప్రజలు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. 150 సంవత్సరాల వందేమాతరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, శుక్రవారం హనుమాన్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు వంగపల్లి రఘుపతి రావు ఆధ్వర్యంలో జాతీయగీతం ఆలపన శుక్రవారం ఉదయం 10 గంటలకు, దేశవ్యాప్తంగా ప్రజలతో పాటు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. చారిత్రక నేపథ్యం 7 నవంబర్ 1875 బంకిం చంద్ర ఛటర్జీ వందేమాతరం గీతాన్ని రచించారు. దీనిని ఆయన రచించిన ఆనంద్ మఠ్ నవలలో పొందుపరిచారు. ఇది భారతదేశ జాతీయ గీతంగా 1950 లో రాజ్యాంగ సభ ద్వారా స్వీకరించబడింది. వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రజా ప్రదేశాల్లో వందేమాతర గీతం ఆలాపన దేశవ్యాప్తంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రఘుపతి రావ్, ప్రధాన కార్యదర్శి భూమనందం, అసోసియేట్ అధ్యక్షులు గంగాధర్, మరియు సొసైటీ సభ్యులు శరత్, అశోక్, అంజయ్య, నరేష్, సత్యనారాయణ, శ్రీహరి, ప్రసాద్, రాజేష్, శ్రీనివాస్, రాములు,రాకేష్ బాలరాజు, అశోక్, సత్తన్న,శంకర్ మరియు మహిళలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ నిలిపివేత.

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :

శనివారం ఉదయం10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు సబ్ స్టేషన్లో వార్షిక మరమత్తుల దృష్ట్యా విద్యుత్ నిలిపివేత ఏఈలు జక్కుల అమరేందర్, రవిలు ఒక ప్రకటనలో తెలిపారు. మెట్పల్లి పట్టణంలోని శనివారం టౌన్1, 2 సెక్షన్ పరిధిలో గల పాత బస్టాండ్, వెల్లుల్ల రోడ్, డిపో శాంతి నగర్, రెడ్డి కాలనీ, సాయికృష్ణ సినిమా టాకీస్, మహాలక్ష్మి నగర్ ,బీడి కాలనీ, పోస్ట్ ఆఫీసు,రేగుంట రోడ్డు,సింగపూర్, ఇంద్ర నగర్,వేంపేట రోడ్,అంబేత్కర్ నగర్,మఠంవాడ, లైబ్రరీ, మార్కెట్, చైతన్య నగర్, ఏకలవ్య నగర్, మంచాల శివుడు, సాయిరామ్ కాలనీ, టౌన్ 2 సెక్షన్ పరిధిలో గల అన్ని ఏరియాలలో మార్కెట్, న్యూ బస్టాండ్, అయ్యప్ప టెంపుల్, వెంకటరావుపేట, రేగుంట అన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా పిలిపి వేస్తున్నట్లు ఎ ఈ లు జక్కుల అమరేందర్,రవిలు ఒక ప్రకటనలో తెలిపారు కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నర్సుల నైపుణ్యం బలోపేతం చేయడమే లక్ష్యం

ఎయిమ్స్!! ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితా అగర్వాల్

**బీబీనగర్,నవంబర్ 7 ప్రభాతవార్త :** నర్సులు రోగుల పట్ల చూపే సాను భూతి, నిరంతర అభ్యాసం లాంటిదని, క్యాన్సర్ నివారణ, నిర్వహణలో నర్సుల నైపుణ్యం పెంపొందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎయిమ్స్!! ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అమితా అగర్వాల్ అన్నారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ఎయిమ్స్!! బీబీనగర్లో రేడియేషన్ అండ్ ఆంకాలజీ విభాగం, నర్సింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణ నిర్వహణలో నర్సుల నైపుణ్యాల వృద్ధి అనే అంశంపై సిఎన్ఈ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమితా అగర్వాల్ మాట్లాడుతూ నర్సులు రోగుల పట్ల చూపే సానుభూతి, నిరంతర అభ్యాసంలాంటిదని, నర్సులు క్యాన్సర్ రోగుల సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. నర్సింగ్ ఆధారిత క్యాన్సర్ సంరక్షణ సేవలను మరింత విస్తరించాలని సూచించారు. సిఎన్ కార్యక్రమంలో ఎయిమ్స్ డీన్ ప్రొఫెసర్ నితిన్ జాన్, మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, ఇండోఅమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, ఎంజెఎన్ జె ఆంకాలజీ ఇన్స్టిట్యూట్, ఈఎస్ఐసి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ సనత్ నగర్తో పాటు ఎయిమ్స్!! బీబీనగర్ నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి

లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు.



మెట్ పల్లి,ప్రభాతవార్త: మారుమూల గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని మెటుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని రంగరావుపేట,కేసీఆర్ తండాలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో శుక్రవారం ఉచిత డయాబెటిస్ నిర్ధారణ క్యాంపు నిర్వహించారు. పట్టణం లోని అన్నమయ్య ఆసుపత్రి వైద్యులు వెంకట్ రెడ్డి, సాయికిరణ్, డైరెక్టర్ లు కొలు రాజగౌడ్,కొప్పుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ జైపాల్ రెడ్డి, క్యాషియర్ చంద్రశేఖర్, ఇళ్లేందుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏం.ఏ తెలుగులో బంగారు పతకం అందుకున్న విద్యార్థిని

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన వాసం మాధురి, ఎంఏ తెలుగు లో యూనివర్సిటీ బంగారు పథకాన్ని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా వాసం మాధురి మాట్లాడుతూ బంగారు పథకం అందడం చాలా ఆనందంగా ఉందని, ఈ స్థాయిలో ఉండటానికి కారణం తన భర్త పోతు వినోద్ కుమార్ అని తెలిపారు. బంగారు పథకం రావడంతో తోటి విద్యార్థులు, బంధువులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## నిరాక్ష్యరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

ఎంపీడీఓ సురేష్.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** నిరాక్ష్యరాస్యులైన వయోజనులను అక్షయరాస్యులుగా తీర్చిదిద్దాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేష్ అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో వయోజన విద్యపై వివో,వివోఏ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం సీఆర్పీ ల ద్వారా శుక్రవారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎంఈఓ మేకల చంద్రశేఖర్,ఏపీఎం గట్ల అశోక్,ఐకెపి సీసీ లు సూరయ్య, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

# లక్ష్యంపై దృష్టి సారించి.. ముందుకు వెళ్లాలి

◆ మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి
◆ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
◆మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు ప్రారంభించిన ఇంచార్జి కలెక్టర్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :





యువత ఒక లక్ష్యాన్ని నిర్ణయించి, ముందుకు సాగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని 29వ జాతీయ యువజనోత్సవాలలో భాగంగా జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత స్వామి వివేకానందుని సందేశాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాను అవసరం మేరకు వాడాలని సూచించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ కళాశాలల యువతీ యువకులు, కళాకారులు, వివిధ కళా బృందాలు పాల్గొన్నాయి. జానపద నృత్యాలు బృందం, జానపద గేయాలు జానపద గేయాలు బృందం, కథా రచన, పద్య రచన, కవిత్వం, చిత్రలేఖనం, వకృత్వం పోటీ నూతన ఆవిష్కరణలు/ఇన్నోవేషన్ ఎగ్జిబిషన్ ఆఫ్ సైన్స్ మేళ వంటి పోటీలు నిర్వహించగా, దాదాపు 400 మంది యువతీ యువకులు, కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రా రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్సమీక్ష సమావేశం

సీఎంఆర్ డెలివరీ, బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలి

అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ ఆదేశించారు. సీఎంఆర్ సరఫరా, ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారెంటీ తదితర అంశాలపై జిల్లాలోని రా రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని రా రైస్ మిల్లులవారిగా కేటాయించిన ధాన్యం, ఎఫ్‌సిఐకి ఇచ్చిన బియ్యం వివరాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీటీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గేయాలపన

హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త:

దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.వందేమాతరం గేయాల పన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు హాజరై, గేతాలాపన చేశారు. కార్యక్రమంలో ఏవో రాంరెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ కార్యాలయంలో సామూహిక వందేమాతరగేయాలపన

హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జాతీయ కవి, రచయిత బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో వందేమాతరం గేయాన్ని సమాహంగా ఆలపించారు.వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే , ఇన్స్పెక్టర్ లు రవి, నాగేశ్వరరావు , మధుకర్, ఆర్.ఐ లు రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, క్రాంతి కుమార్, రాజు,సాయి కిరణ్,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, పోలీస్ సిబ్బంది హాజరై గీతలాపన చేశారు..

## చెకుముకి సైన్స్ ప్రతిభ పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



చెకుముకి సైన్స్ ప్రతిభ పరీక్ష 2025 సంవత్సరంనకు సంబంధించిన పోస్టర్ ను ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆవిష్కరించారు.మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ మరియు ప్రధానోపాధ్యాయులు ప్రేమలత ఆవిష్కరణ చేశారు.ఈ పరీక్ష అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లోని 8 ,9 మరియు 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు పాఠశాల స్థాయిలోఈ 7న నిర్వహిస్తామని కన్వీనర్ మహేష్ చంద్ర పేర్కొన్నారు.మహత్తర అవకాశాన్ని అన్ని పాఠశాలల విద్యార్థులు వినియోగించుకొని ప్రతిభ పోటీలను విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ అనిల్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల విద్యా వనరుల కేంద్రములోవిద్యార్థులకు, వ్యాసరచన, ఉపన్యాసం,క్విజ్ పోటీలు నిర్వహించినట్లు విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం తెలిపారు.మండల స్థాయి పోటీల్లో పెద్ద లింగాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన విగ్నేష్,క్విజ్ లోనితిన్,ఉపన్యాసంలో కందికట్కూర్ పాఠశాలకు చెందిన శ్రీవందన మొదటి స్థానం సాదించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద లింగాపూర్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి,ఉపాధ్యాయులు రాజకుమార్,రమేశ్‌లు పాల్గొన్నారు.

## మండలములో వందేమాతర గేతాలాపన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంతో పాటు ఆయా పాఠశాలల్లో శుక్రవారం వందేమాతర గేయం ఆలపించారు. గేయాన్ని రచించి150 వసంతాలు పూర్తి అయినా సందర్భంగా సామూహికంగా పిల్లలు, పెద్దలు గేయాన్ని ఆలపించారు.జాతీయ గీతానికి ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేకత ఉందని పలువురు కొనియాడారు.

## విద్యార్థులు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని కందికట్కూరు ప్రభుత్వ పాఠశాలలోశుక్రవారం ఎగ్ డే కార్యక్రమము నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆహారంలో గుడ్డు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయ న్నారు. కోడిగుడ్డులో మాంసకృత్తులు ప్రోటీన్ అత్యవసరమైన తొమ్మిది అమినో ఆమ్లాలు,బి కాంప్లెక్స్ విటమిన్లు,డి విటమిన్ అధికంగా లభిస్తుం దన్నారు.ప్రతిరోజు గుడ్డు తినడం వల్ల కణాల పనితీరు,వాటి ఎదుగుదల మెరుగుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనుహోజు రాజు,అంగన్వాడీ టీచర్ లక్ష్మి,ఏఎన్ఎం రాజవ్వ,ఆశా కార్యకర్తలు లక్ష్మీ,యేసు మని మరియు తల్లిదండ్రులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడిలో చోరీ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని కొండాపూర్ గ్రామంలోని పెద్దమ్మ గుడిలో పట్ట పగలు చోరీ జరిగింది. ఆలయంలో పనిచేసే వ్యక్తి ఉదయం ఆలయాన్ని శుభ్రం చేసి తాళం వెళ్లాడు. తిరిగి సాయంత్రం వేళలో మైక్ ఆన్ చేసేందుకు వెళ్లగా అప్పటికే తాళం పగలగొట్టి క్రింద పడి ఉంది. గమనించిన సదరు వ్యక్తి గ్రామస్తులకు, ముదిరాజ్ కులస్థులకు సమాచారం అందించగా వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఆలయంలో అమ్మవారి పుస్తె మట్టెలు, ముక్కుపుడుక దొంగలించగా పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆలయంలో చోరీ జరిగిన తీరును అడిగి తెలుసుకుని ఎస్సై ప్రశాంత్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థి దశ ఉన్నతమైనది

**ప్రతి విద్యార్థి ఇష్టపడి చదువుకోవాలి**
**కష్టపడితే విజయం మీ సొంతం**
**అదనపు కలెక్టర్ రాజా గౌడ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





విద్యార్థి దశ ఉన్నతమైనదని ఇష్టపడి చదివితే ఉన్నత విజయాలు సాధిస్తారని అదనపు కండక్టర్ రాజా గౌడ్ పేర్కొన్నారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ జగిత్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజ గౌడ్ , జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 350 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలైన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జానపద నృత్యంలో మొదటి స్థానం హారిక అండ్ గ్రూప్ తాటిపల్లి గురుకుల పాఠశాల, ద్వితీయ స్థానంలో సాత్విక అండ్ గ్రూప్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ జగిత్యాల, స్టోరీ రైటింగ్ లో మొదటి స్థానం గాయత్రి ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల, ద్వితీయ స్థానం జుఫిష నాజ్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, జగిత్యాల, ప్రకటనలో మొదటి స్థానంలో జుఫిషన్నాన్ ద్వితీయ స్థానంలో హుదా ఫాతిమా, కవిత్వం పోటీలలో మొదటి స్థానం గాయత్రి, ద్వితీయ స్థానంలో మేఘన తాటిపెల్లి, సైన్స్ మేళలో మొదటి స్థానం ఆర్యన్ కుమార్ సింగ్ మరియు ద్వితీయ స్థానంలో అవినాష్ గెలుపొందడం జరిగింది. వీరికి రాష్ట్ర స్థాయిలో నిర్వహించే యువజన ఉత్సవాలకు పంపిస్తామని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కోరు కంటి రవికుమార్ ఒక ప్రకటన లో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కే రాము,మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, జిల్లా పేట అధ్యక్షులు పడాల విశ్వప్రసాద్ , చిట్టిపల్లి సుధాకర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి యువజన సంఘాల నాయకులు బొడ్డు రాజేష్, విజయ్, విక్రమ్ రెడ్డి, కోట మధుసూదన్, సీనియర్ కళాకారులు మరియు తదితరులు పాల్గొన్నారు. మొదటి మరియు ద్వితీయ స్థానంలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు బహుకరించడం జరిగింది.

# సామూహిక వందేమాతరం గీతాలాపనలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు. శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల బి రాజ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ, స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్పూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటీతో 150 ఏళ్లు పూర్తయ్యాయని అదనపు కలెక్టర్ తెలిపారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణేన్ని విడుదల చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి హకీమ్ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం దేశభక్తి స్ఫూర్తికి నిదర్శనం

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతరం గేయా ఆలాపన**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అఖండ భారతావనికి స్వాతంత్ర్య కాంక్షను కలిగించిన జాతీయ గేయం వందేమాతరానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతరం సామూహిక గేయా ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. "వందేమాతరం" మన జాతీయ స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన శక్తివంతమైన గేయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు ఈ గేయం ద్వారా ప్రజల్లో జాతీయ స్పూర్తిని కలిగించారని ,ప్రతి భారతీయుడు ఈ గీతం యొక్క చరిత్రను తెలుసుకొని గౌరవంతో గానం చేయాలి అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# వందేమాతరం 150వ వార్షికోత్సవం

**మండల పరిషత్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన**


కొడిమ్యాల, ప్రభాతవార్త:





దేశభక్తి ఉత్సాహంతో నిండిన వాతావరణంలో వందేమాతరం గీతం మార్మోగింది. వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజున వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, ఎంపీఓ సురేష్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పాల్గొని దేశమాతకు గౌరవ వందనాన్ని సమర్పించారు. ఎంపీడీవో స్వరూప మాట్లాడుతూ వందేమాతరం గీతం మన జాతి గౌరవానికి, స్వాతంత్ర్యోద్యమానికి ప్రతీక అని ఇలాంటి సందర్భాల్లో అందరం ఒక తాటిపైకి రావడం గర్వకారణం అన్నారు. మండలంలోని ప్రతి పౌరుడిలో దేశభక్తి, సామరస్యాన్ని పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం ప్రేరణాత్మకంగా ఉందని అభిప్రాయపడ్డారు.

# జగిత్యాల వార్త



## సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలి

**టాస్కో రాష్ట్ర అధ్యక్షులు పి.నర్సింహారావు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



రాష్ట్రములో సీనియర్ సిటిజెన్స్ హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో 10వ జిల్లా సర్వ సభ్యుల ప్రతినిధి మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికయిన జిల్లా కార్యనిర్వాహక కమిటీని ప్రమాణ స్వీకారం చేయించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 46 మంది సీనియర్ సిటిజెన్లను సన్మానించారు. నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా హరి అశోక్ కుమార్,, ప్రధాన కార్యదర్శి గా గౌరిశెట్టి విశ్వనాథము, ఉపాధ్యక్షులు గా బొల్లం విజయ్, పూసాల అశోక్ రావు, కోశాధికారి గా వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గా బొబ్బటి కరుణ, సంయుక్త కార్యదర్శులుగా దిండిగాల విఠల్, ఎం. డి. యాకూబ్, కార్యవర్గ సభ్యులు గా రాజ్ గోపాల్ చారి, కే. గంగాధర్, దుబ్బేశం, స్వామి, గంగారెడ్డి, బాపురెడ్డి, నాయిని సంజీవరావ్, తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా విచ్చేసిన నర్సింహా రావు మాట్లాడు తూ సీనియర్ సిటిజెన్స్ కోసం ప్రత్యేకంగా శాఖ ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని, హెల్ప్ లైన్ ను ప్రభుత్వమే నిర్వహించాలని తదితర 10డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ చౌదరి, కోశాది కారి తోట గ్యానేశ్వర్, నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్, పి. సీ. హన్మంత్ రెడ్డి, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ల, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పాఠశాలల అథ్లెటిక్స్

**క్రీడా పోటీలకు అంతర్గాం పాఠశాల విద్యార్థుల ఎంపిక**

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాలలో జరిగే జిల్లాస్థాయి పాఠశాలల అథ్లెటిక్స్ క్రీడలకు అంతర్గాం పాఠశాలకు చెందిన విద్యార్థులు సువాంకి పా ల్,ఎస్.కె రబియాలు ఎంపిక అయినట్లు పాఠ శాల ప్రధానోపాధ్యా యులు సింగు సత్తయ్య తెలిపారు. భవిష్యత్తులో వీరందరూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ జిల్లాస్థాయిలో నుండి రాష్ట్ర స్థాయి రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావాల న్నారు విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు చీటీ భూపతిరావు హర్షం వ్యక్తం చేశారు పాఠశాల ఉపాధ్యాయులు బాలె సరోజ, ఎర్రోజు అనిత, మాడ రజినీకర్ రెడ్డి, భోగ రాజేందర్, ఫక్రుద్దీన్, శీలం శరత్, లలితలు ఎంపికైన విద్యార్థినీలను అభినందించడం జరిగింది వీరి ఎంపిక కావడానికి కావడానికి ప్రత్యేక కృషి చేసినటువంటి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కొండ పలుకుల కోటేశ్వర్ రావును పాఠశాల సిబ్బంది అభినందించారు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఆకాంక్షి ంచారు.

# పోలీసు కమీషనరేట్‌లో వందేమాతరం ఘనంగా నిర్వహణ..




కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: భారత జాతీయ గేయం అయిన "వందేమాతరం" గీతాన్ని మహాకవి బంకించంద్ర ఛటర్జీ రచించి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలో ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కమీషనరేట్ కాన్ఫరెన్స్ హాలునందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం పాల్గొని, వందేమాతర గేయాన్ని ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్




మాట్లాడుతూ, వందేమాతర గీతం స్వాతంత్ర్య సంగ్రామంలో కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తినిచ్చిందని, ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే గొప్ప శక్తి ఈ గీతంలో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఆర్ ఐ కిరణ్ కుమార్ లతో పాటు కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గేయాన్ని ఆలపించారు.

# మోడల్ స్కూల్లో..వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ లో శుక్రవారం రోజున వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వందేమాతర గీతాన్ని పాఠశాల ప్రాంగణంలో ఆలపించారు. కార్యక్రమంలో పోలీసు విభాగం నుండి జి అనసూయ, హెడ్ కానిస్టేబుల్ బి విజేందర్, రఘురామరాజు పాల్గొన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ వందేమాతరం" అనేది కేవలం ఒక పాట మాత్రమే కాదని, ఇది భారతీయ దేశభక్తి యొక్క ఆత్మ అని తెలిపారు. వందేమాతరం అనగా "తల్లీ నీకు నమస్కరిస్తున్నాను". అని అర్థం అని తెలిపారు. వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ డిపార్ట్మెంట్ రాములు, ఎస్కే ఆసిఫ్ అలీ ఏ సురేందర్, పర్శరాములు, పి డి రమ్య, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వందేమాతరం గీత ఆలాపన

మానకొండూర్, ప్రభాతవార్త:



భారత స్వాతంత్ర ఉద్యమంలో ఉద్యమకారులకు స్ఫూర్తి రగిలించిన గీతం వందేమాతరం గేయం శ్రీ బంకించంద్ర చటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మానకొండూరు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో సామూహిక వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకుడు రాపాక రాజేశ్వర్ మాట్లాడుతూ.... భారత స్వాతంత్రోద్యమానికి ఊదం ఇచ్చి బ్రిటిష్ మోకరులను తరిమికొట్టేలా చేసిన గేయం వందేమాతరం అని, ఈ గేయం నేటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాపాక ప్రవీణ్, ఎర్ర మల్లయ్య, ఎడ్ల సతీష్, ఈర్ల దిలీప్, రాపాక మధుకర్, భూమల, రాయమల్లు, ఎడ్ల శ్రీనివాస్, రాపాక సంపత్, పెద్ది శ్రీనివాస్, తిరుపతి, అనిల్, సతీష్ పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలను ఓడించండి

### ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త:



హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో జరిగే ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలను ఓడించాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మానకొండూరు మండల కాంగ్రెస్ నేతలతో కలిసి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటా జోరుగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, జరగనున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, మార్కెట్ చైర్మన్ ఓదెలు, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల నాయకులు రామిడి శ్రీనివాస్ రెడ్డి, బోళ్ల మురళి, గుజ్జ ప్రభాకర్, జీడి శ్యాంసుందర్, ద్యా వ శ్రీనివాస్ రెడ్డి, కనకం కుమార్, మల్లేశం గౌడ్, కొండ్ర సురేష్, పాండ్రాల కనక రాజేశం, తాళ్లపల్లి సంపత్, బుర్ర శ్రీధర్ గౌడ్, మండల నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలపై ఐఎన్ టి యు సి ఆందోళన

గోదావరిఖని ,ప్రభాతవార్త:

సింగరేణి కంపెనీ పరిస్థితులు, కార్మికుల సమస్యలు, యాజమాన్యం వైఖరిపై ఐ ఎన్ టి యు సి నాయకత్వం సీరియస్‌గా చర్చించింది. ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐ ఎన్ టి యు సి సెంట్రల్ కమిటీ ప్రతినిధులు శుక్రవారం హైదరాబాద్‌లోని జాతీయ అధ్యక్షుడు డా. జి. సంజీవ రెడ్డిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ, భవిష్యత్తు వ్యూహాత్మక చర్యలు, ఐ ఎన్ టి యు సి బలోపేతంపై విస్తృతంగా చర్చ జరిగింది. కార్మికులకు న్యాయం జరిగేలా కేంద్ర,



రాష్ట్ర స్థాయిల్లో ఐ ఎన్ టి యు సి పోరాటం కొనసాగించాల్సిన అవసరాన్ని నాయకులు హైలైట్ చేశారు. సమావేశంలో త్యాగరాజన్, కాంపెల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, వికాస్ కుమార్ యాదవ్, సదానందం, కోట రవీంద్ర రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, ట్రైసన్ శ్రీనివాస్, మనోజ్ కుమార్, రాపర్తి శ్రీనివాస్, దేవి భూమయ్య, కుశనపల్లి శంకర్, మంద రమేష్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. సంజీవ రెడ్డి మాట్లాడుతూ, "సింగరేణి కార్మికుల సంక్షేమం ఐ ఎన్ టి యు సి అత్యంత ప్రాధాన్యం. వారి హక్కులు, భద్రత పరిరక్షణకు కేంద్ర స్థాయిలో తగిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర మరియు కేంద్ర ఐ ఎన్ టి యు సి నాయకులు సమిష్టిగా సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి సమగ్ర వ్యూహం రూపొందించనున్నట్లు వెల్లడించారు.

# కరీంనగర్ వార్త

## కలెక్టరేట్‌లో వందేమాతరం గేయాలాపన

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:



స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 యేండ్లు పూర్తయింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో శుక్రవారం ఉదయం సామూహికంగా వందేమాతరం గేయాలాపన చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కరీంనగర్ కలెక్టరేట్లో వందేమాతరం గేయాన్ని ఉద్యోగులు ఆలపించారు. కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి సెలక్ట్ ఐన తిమ్మాపూర్ కేజీబివి విద్యార్థులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



తిమ్మాపూర్ మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు రాష్ట్రస్థాయి కళోత్సవాలలో థియేటర్ రోల్ ప్లే లో భాగంగా భారత రాజ్యాంగం అంబేద్కర్ చరిత్ర అనే అంశాన్ని ప్రదర్శించారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పోటిల్లో కేజీబివి తిమ్మాపూర్ విద్యార్థులు ప్రథమ బహుమతి అందుకొని జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయికి సెలక్ట్ ఐన విద్యార్థులను పాఠశాల ప్రత్యేక అధికారి పడాల కిరణ్ జ్యోతి, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను అభినందించారు.

## బీసీ నేతల ముందస్తు అరెస్టు

మానకొండూర్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లాలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటనలో భాగంగా శుక్రవారం మానకొండూరు మండల బీసీ సంఘం అధ్యక్షుడు వీర్ల దిలీప్, బీసీ సంఘ నేతలను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దిలీప్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసనలు ధర్నాలు చేసే హక్కు అందరికీ ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేంతవరకు పార్టీలకు అతీతంగా ఉద్యమం చేపడతామని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీసీ నేతలు ఎడ్ల సతీష్, కాల్వ దనేందర్, బండారి మల్లయ్య, వీర్ల రవి ఉన్నారు.

# బలరామ సంపతో.. బలరామ సంపతో.. వైకుంఠదామానికి దారిలేదు.. వాగేట్ల దాటలో.. బలరామ సంపతి..

దొరలు ఏలిన గడిగల ఊరు..
మండల కేంద్రం కావడానికి ప్రతియేట పోరు..
ఆ గ్రామంలో వైకుంఠధామానికి దారిలేక..
శవంతో వాగు దాటడానికి నరకయాతన పడుతున్న ఊరి ప్రజలు



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రాజులు పోయారు.. రాజ్యాలు పోయాయి.. హుజురాబాద్ పాత తాలూకా పరిధిలో అన్నరెడ్డి దొర అంటే.. గజ్జున అనికిన రజాకార్లే.. ఆ ఊరికి ఉన్న గొప్ప చరిత్ర. అదో పెద్ద మేజర్ గ్రామపంచాయితీ ప్రతియేట మండల కేంద్రం కావాలని రాజకీయ పార్టీల విరోచిత పోరాటం.. 50ఏళ్ల కిందటే దొరల భూములలో ఎర్రజెండాలు పాతి జైళ్ల పాలైన గ్రామస్తులు. నేటికి ఆ గ్రామంలో మనిషి చనిపోతే.. దహనం చేయడానికి పట్టుమని పది గుంటల జాగలేదు. నిత్యం ఊరంత దేవుళ్లను మొక్కేది ఇక్కడ ఒకటే. ఓ దేవుడా.. ఎప్పుడు చచ్చిన మంచిదే.. వర్ష కాలంలో చావకుండా చూడు.. ఇది ఆ గ్రామ ప్రజల కోటి మొక్కులు.. ఇది ఎక్కడో కాదు సుమా.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల మేజర్ గ్రామపంచాయితీలో గురువారం ఆ గ్రామానికి చెందిన పంప్ డ్రైవర్ పుర్మ సంపత్ (52) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనే కాదు.. ఆ గ్రామంలో ఎవరు చనిపోయిన ఆ ఊరు వైకుంఠదామానికి వెళ్లాలంటే.. 150మీటర్ల ఉన్న ఆ ఊరు పెద్ద చెరువు వాగు మత్తడి మీదుగా శవాన్ని ఎత్తుకుని దాటాలి అంటే వర్షకాలంలో అది ఒక్క గండమే అవుతుంది. సంపతి మృతదేహాన్ని ప్యాడపై ఎత్తుకుని గ్రామస్తులు బలరామ సంపతో.. బలరామ సంపతో.. వైకుంఠదామానికి దారిలేదు.. వాగేట్ల దాటలో.. బలరామ సంపతి అంటూ వాగు దాటడానికి వారు పడ్డ కష్టాలు అంత ఇంత కాదు. అడుగు తీసి అడుగు వేస్తే పాకురుతో కాలు జారుతూ నీటిలో పడిపోయిన వారు చాలా మంది ఈ విధంగా ప్రతియేట వర్షకాలంలో మత్తడి మీదుగా వాగు దాటి వైకుంఠదామానికి వెళ్లవల్సి వస్తుందని గ్రామస్తులు కన్నీంటి పర్యాంత మవుతున్నారు. అంత పెద్ద మేజర్ గ్రామపంచాయితీకి ఎక్కడ ప్రభుత్వ స్థలం లేకపోవడంతో వావిలాల పెద్ద చెరువు వాగు అవతలి ఒడ్డున అప్పటి రాజకీయ నేతలు ప్రభుత్వం నుండి వచ్చిన 15లక్షల రూపాయలను వినియోగించాలన్న సదుద్దేశంతో వాగు అవతలి ఒడ్డున వైకుంఠధామం నిర్మించారు కానీ, శవాలను ఏ దారిన ఎత్తుకపోవాలన్న ఆలోచన వారికి ఎందకు రాలేదని గ్రామస్తులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఈ వర్షకాలంలో గత రెండు నెలలుగా వావిలాల పెద్ద చెరువు ఎకదాటిగా, ఎడతెరపిలేకుండా వాగు మత్తడి పడుతుండడంతో వాగు దాటడం అతి కష్టంగా మారిపోయిందని గ్రామస్తులు పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయితీలో పంపు డ్రైవర్‌గా పనిచేస్తున్న వ్యక్తి అయిన, ఎంత పెద్ద నాయకుడైన ఆ ఊరికి ఎంతపెద్ద మనిషి అయిన, ఎవరి పార్థివదేహం అయిన ఈ ఊరిలో ఆ శవాన్ని మోస్తూ ఆ వాగు దాటల్సిందే మరి... వావిలాల అనే గ్రామం భూస్వాములు ఏలిన గ్రామం. వావిలాల అనే గ్రామం స్వాతంత్ర్య పోరాటంలో ఖాదీ పరిశ్రమకు పునాదిగా మారిన గ్రామం. ఈ గ్రామం నుండి ఎందరో మేదావులు, ఎందరో అతిరథ మహారథులు ఉన్నప్పటికి దహన సంస్కారాలకు ఇక్కడ జనం పడే కష్టం వర్ణానతీతం అని చెప్పాలి. గత 40 సంవత్స రాలుగా నాటి తెలుగు దేశం పాలన నుండి నేడు కాంగ్రెస్ పాలన వరకు హుజురాబాద్ నియోజక వర్గంలో ఏ రాజకీయ పార్టీకి చెందిన నాయకులైన ఎన్నికల ప్రచారం ప్రారం భించాలంటే ఈ గ్రామం పక్కనే ఉన్న నగురం ఆంజనేయ స్వామి ఆలయం నుండే ప్రారంభిస్తారు. అందలం ఎక్కినాక ఈ ప్రాంత ప్రజలను మర్చిపోవడం.. ఈప్రాంత నేతలకు అలవాటుగా మారిపోయింది. ఈ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో వైకుంఠ దామాల నిర్మాణం ఈ కలియుగంలో గొప్ప మానవీయ పథకమే.. ఇలాంటి గ్రామాలు వైకుంఠధామాల వరకు వెళ్లడానికి దారులు లేక నరకయాతన పడుతున్న గ్రామాలు ఇంక ఎన్ని ఉన్నాయో.. పాలకవర్గాల నేతలు ఆలోచన చేయాలి. ఇప్పటికైన వావిలాల చెరువు మత్తడి కింది భాగంలో వైకుంఠధామానికి వెళ్లడానికి దారి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతానికి చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు మానవీయకోణంలో వావిలాల గ్రామ ప్రజల మనోవేదనను అర్థం చేసుకోవాలని గ్రామస్తులు చేతులెత్తి వేడుకుంటున్నారు.




## విద్యార్థులు చదువుతో పాటు వివిధ అంశాల్లో ప్రతిభ చూపాలి

-- ఎంఈఓ



**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:** విద్యార్థులు తాము చదువుకునే సమయంలో చదువుతో పాటు ఇతర అంశాల్లో కూడా ఆసక్తి కనపరచాలని, వాటిల్లో ప్రతిభ చూపాలని హుజూరాబాద్ మండల విద్యాధికారి బి. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం టీసాట్, టీఎస్ జిహెచ్ఎంఏ ల సంయుక్త ఆధ్వర్యంలో హుజూరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు పాఠశాలలో వివిధ విషయాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వ్యాస రచన పోటీలో ఎండి. అజ్వానాజ్ ప్రథమ బహుమతి, ఏం. శ్రీవల్లి ద్వితీయ బహుమతి, ఉపన్యాస పోటీలో కే. గణేష్ ప్రథమ బహుమతి, వర్షిత ద్వితీయ బహుమతి, క్విజ్ లో బి. రాజ్ కుమార్ ప్రథమ బహుమతి, ఎం. అభిమన్య ద్వితీయ బహుమతి లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. సమ్మిరెడ్డి, విడపు శ్రీనివాస్, కైరున్నిసా బేగం, ఉపాధ్యాయులు, సీఆర్పీలు రాజి రెడ్డి, రవిబాబు, అమరేందర్ పాల్గొన్నారు.

# పల్లెల్లో.. పట్టణాల్లో.. ఘనంగా వందేమాతరం గీతాలాపాన..

## చటర్జీ చిత్రపటానికి నివాళులు..





**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** పవిత్ర భారతదేశంలో స్వాతంత్ర్యానికి ముందే భారతీయులందరిని ఒక్కతాటిపై తీసుకురావడానికి ఎందరో మహానీయులు దేశం కోసం దేశ సార్వభౌమత్వ అధికారం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహానీయుల దారిలో ఇప్పుడు భారతవనిలో 140కోట్ల ప్రజానికం నిత్యం ఉదయం వందేమాతర గీతంతో మన దినచర్యలను ప్రారంభిస్తున్నాం. ఈ గీతాన్ని రచించి, అలపించిన మహానీయుడు బంకించంద్ర చటర్జీకి శుక్రవారం నాటికి 150వసంతాలు నిండడంతో భారత ప్రభుత్వం గొప్ప సంకల్పబలంతో దేశ మంత ఏకకాలంలో వందేమాతర గీతాలాపాన చేయడం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజుగా నిలిచిపోయింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో, ముఖ్యంగా జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీ కార్యాలయాలలో మున్సిపల్ కమీషనర్లు మహ్మద్ అయాజ్, కెంసారపు సమ్మయ్యల ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది ఘనంగా వందేమాతర గీతాలాపాన నిర్వహించారు. మొదట వందేమాతరం గీతం రాసిన కవి బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ కెంసారపు సమ్మయ్యలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధేశాల మేరకు వందేమాతర గీతాలాపన నిర్వహించడం జరిగిందన్నారు. నాడు భారతదేశాన్ని ఆంగ్లేయులు పరిపాలిస్తున్న కాలంలో వందేమాతరం గీతం భారతదేశ ప్రజలను ఒకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య పోరాటానికి మరింత స్ఫూర్తినిచ్చిన ఈ గీతం చరిత్రలో సూర్య, చంద్రులు ఉన్నంత కాలం.. చరిత్ర పుటలు చరగనంత కాలం వందేమాతర గీతం సృష్టిలో నిలిచిపోతుందని మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, కెంసారపు సమ్మయ్యలు అన్నారు. ఈ సందర్భంగా జీవిత భీమా సంస్థ కార్యాలయంలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో కమీషనర్ సమ్మయ్య మొక్కలు నాటగా, జమ్మికుంటలో కమీషనర్ మహ్మద్ అయాజ్ 150వసంతాలు నిండిన సందర్భంగా కార్యాలయంలో పలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్లు భూపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, జెఎవో రాజశేఖర్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి అశ్విని, ఏఈ వికాస్, సుధాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వొల్లాల వాణి, భాస్కర్, సానిటరీ ఇన్స్‌ప్పెక్టర్ సదానందం, కిరణ్, వెంకటేష్‌లతో పాటు వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు వినూత్న కార్యక్రమం..

జమ్మికుంట–హుజురాబాద్ వైపుగా వెళ్లే మార్గంలో డివైడర్స్‌కు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయని మున్సిపల్ కమీషనర్ అధ్యక్షతన సాలిడ్ వేస్ట్ రూల్స్ ప్రకారం రెడ్యూస్, రీయూస్, రిసైక్లింగ్ నుండి జమ్మికుంట మున్సిపాలిటీ వాహనాలకు ఉపయోగంలేని మున్సిపల్ వాహనాల టైర్లకు రంగులు వేసి, వాటిపై రేడియంతో కోటేషన్ వ్రాయించి డివైడర్స్‌కు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ తెలిపారు. ఈ డివైడర్స్ దాటే ముందు చాలా ప్రమాదాలు జరిగాయని, వాటిని అరికట్టేందుకు మున్సిపల్ వాహనాలకు ఉపయోగం లేని టైర్లను డివైడర్లకు ఏర్పాటు చేసి, ప్రమాదాలను అరికట్టే ఒక గొప్ప కార్యక్రమం నిర్వహించామన్నారు. వాడి పడేసే టైర్లను రీయూస్ చేసి ప్రజల ప్రాణాలను కాపాడవచ్చని ఆయన తెలిపారు. ప్రజలు ఆ డివైడర్ దాటేప్పుడు వాహనాలకు గానీ, ప్రజలకు గానీ ఎటువంటి హానీ జరగవద్దని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో డిఆర్‌సిసి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజల నుండి సేకరించిన పొడి చెత్తను మున్సిపల్ కార్మికులు సేకరించి, వాటి ద్వారా వచ్చే అదాయాన్ని వారికి అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, ప్రజలకు, మున్సిపల్ అధికారులకు, కార్మికులకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.

## వీణవంక లో సామూహిక గీతాలాపన

**వీణవంక, ప్రభాత వార్త:** వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వం సామూహిక గీతాలాపన చేయాలనే పిలుపు మేరకు శనివారం వీణవంక మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ అనుపమ రావు, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి, అధ్యాపకులు వీణవంక మండల కేంద్రంలోని బస్‌స్టాండ్ ప్రాంతములో ప్రధానోపాధ్యాయుడు పులి అశోక్ రెడ్డి, స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి లు సామూహిక గీతాలాపన చేశారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జంగాలపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండంలోని జంగాలపల్లిలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పెండిరగ్ పనులను కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జంగాలపల్లి గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఉన్న పెండిరగ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి, లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పెండిరగ్ ఉన్న విద్యుత్ సరఫరా కనెక్షన్ పనులు, సెప్టిక్ ట్యాంక్



నిర్మాణ పనులు, అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఈఈ ఆర్అండ్‌బి భావ్ సింగ్, ఈఈ మున్సిపల్ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకాలు అందుకున్న ఎంబిఏ విద్యార్థులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని యూనివర్సిటీ పిజి కళాశాల ఎంబిఏ విద్యార్థులు బంగారు పతకాలకు అందుకున్నారు. అత్యుత్తమ మార్కులు సాధించినందుకు 6గురు విద్యార్థులు మొత్తం 9 బంగారు పతకాలకు ఎంపికయ్యారు. ఇందులో దూడెం తరుణకు (రెండు బంగారు పతకాలు), మునిగంటి మోనిక, దేవులపల్లి ఉషశ్రీ, పున్నం కల్యాణికి (రెండు బంగారు పతకాలు) కుందూరి కల్యాణి, చిట్టవేణి సాగరికకు (రెండు బంగారు పతకాలు) ఉన్నారు.



శాతవాహన విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ద్వితీయ స్నాతకోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి విష్ణుదేవ్ వర్మ, ప్రొఫెసర్ సిజేరావు, వైస్ ఛాన్స్‌లర్ హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం, శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ చేతుల మీదుగా వీరు బంగారు పతకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా బంగారు పతకాలు అందుకున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ.మనోహార్, అధ్యాపకులు డాక్టర్ రవి, డాక్టర్ ప్రసాద్, సావిత్రి, అజీజ్, సల్మా సుల్తానా, డాక్టర్ సుధా, డాక్టర్ అంబికా, డాక్టర్ రఘుపతి, అనిల్ కుమార్, రమ్యశ్రీ, రవీందర్ అభినందించారు.

## బిజెపి ఆధ్వర్యంలో వందేమాతర గీతం

సుల్తానాబాద్, ప్రభాతవార్త



మున్సిపాలిటీలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బంకించంద్రచటోపాధ్యాయ వందేమాతరం గీతం రచించి 150 ఏళ్ల ఐన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. బిజెపి సీనియర్ నాయకుడు, సామాజికవేత్త మిట్టపల్లి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వందేమాతరం గీతం ఒక నినాదమే కాదని ఒక మంత్రమ నీ అన్నారు. వందేమాతరం నినాదంతో ఎందరో మహాను భావులు స్వాతంత్ర పోరాటం చేసి చరిత్రలో చిరస్మరణీయు లయ్యారనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, ఉపాధ్యక్షులు సొదరి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. మహేందర్ యాదవ్ సుల్తానాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరు సంతోష్ కుమార్ చిట్టవేణి సదయ్య వలస సాయికిరణ్ కొమ్మిడి రాజేందర్ రెడ్డి సంతోష్ రెడ్డి దేశెట్టి సాయికుమార్ భాగ్యలక్ష్మి ఎల్లంకి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో సామూహిక వందేమాతరం గీతాలాపన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి శ్రీనివాస్, సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



శివశక్తి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని ప్రైమరీ స్కూల్ పేద విద్యార్థులు 60 మందికి నోట్ బుక్స్, పెన్నులను శుక్రవారం పంపిణీ చేశారు. పేద విద్యార్థుల ఉన్నత చదువులకై ఎల్లప్పుడూ తమ సహాయ, సహకారాలుంటాయని, విద్యార్థులు కష్టపడి చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీలత, అరుణ, నాగ జ్యోతి, సుస్మిత, శివశక్తి ఫౌండేషన్ రమేష్, భుజేందర్, రజిత, రాజేంద్రప్రసాద్, కెలజ పాల్గొన్నారు.

## ఘనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ దినోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ భారత దేశంలో స్థాపించబడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాఠశాలలో స్కౌట్ జెండాను జిల్లా సెక్రెటరీ సూర్యదేవర జ్యోతి ఆవిష్కరించి, స్కౌట్స్ ప్రార్థన గీతం, జెండా గీతం ఆలపించారు. స్కౌట్ యొక్క ప్రాధాన్యత వివరించి, అనంతరం 100 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక వందేమాతర గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్.వెంకటేశ్వర రావు, ఉపాధ్యాయులు కుమార్, సదానందం, రాజమౌళి, విజయ తదితరు లున్నారు.



# పెద్దపల్లి వార్త

## సింగరేణి ఆర్జీ I జిఎం కార్యాలయంలో వందేమాతర గీతాలాపన

గోదావరిఖని, ప్రభాతవార్త:



వందేమాతరం గేయం 150 ఏళ్ళ పూర్తి చేసుకున్న సందర్భంగా సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓటూజిఎం చంద్రశేఖర్ అధికారులు, ఉద్యోగులతో కలిసి గీతాలాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంకిం చంద్ర చటర్జీ రాసిన వందేమాతర గేయం స్వాతంత్య్ర పోరాటంలో ఎందరో ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చిందని, సామాన్యులనూ సమరయోధులుగా మార్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం క్వాలిటీ నాగేశ్వర రావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, ఏఐటియుసి జిఎం ఆఫీస్ ఇన్‌ఛార్జి రమేష్, డివైపిఎం వేణు, అధికారులు బీమా, మోహన్ రావు, వీరారెడ్డి, ఉద్యోగులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో వందేమాతరం గీతాపాలన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో శుక్రవారం సామూహిక వందేమాతర గీతాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం బి.వెంకటయ్య, ఉద్యోగులు వందేమాతర గీతాన్ని ఆలపించారు. స్వాతంత్య్ర సమరంలో ఈ గీతం దేశభక్తి ఉత్సాహాన్ని ప్రేరేపించిందని, భారత జాతి ఐక్యతా భావనకు, ఆత్మగౌరవానికి, కవితాత్మక రూపాన్ని ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహర్, అధికార ప్రతినిధి, ఎజిఎం పర్సనల్ అరవింద్ రావు, అధికారులు రాంచందర్, ఉజ్వల్ బందోపాధ్యాయ, ధనుంజయ, చంద్రశేఖర్, సురేష్‌బాబు తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో శుక్రవారం 2వ రోజు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ జరిగింది. ఈ కార్య క్రమాన్ని జిఎం బి.వెంకటయ్య సందర్శించారు. 2వ రోజు మొత్తం 46 మంది పెన్షనర్లు తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్లు సమర్పించారు. ఈ సందర్భంగా జిఎం బి.వెంకటయ్య కూడా స్వయంగా ఈ క్యాంప్‌లో తన డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పణ ద్వారా పెన్షన్ ప్రక్రియ సులభతరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహర్, అధికార ప్రతినిధి, ఎజిఎం పర్సనల్ పి.అరవింద్ రావు, డిజిఎం ఫైనాన్స్ రాంచందర్, వెల్ఫేర్ ఆఫీసర్లు అజీజ్, నరేష్ తదితరులున్నారు.

# యువజన ఉత్సవాల్లోనూ గురుకుల విద్యార్థుల టాప్

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలోని తాటి పల్లి బాలికల గురుకుల విద్యార్థులు విద్యారంగం తో పాటు, క్రీడాపోటీలలోనూ అద్భుతమైన ప్రతిభ కనబరచగా, వీటికి తోడుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అవుతున్నారు,శుక్రవారం రోజు జగిత్యాల జిల్లా కేంద్రంలో యువజన ఉత్సవాలలో నిర్వహించిన గ్రూప్ డాన్స్ లో గురుకుల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు, గ్రూపు డాన్స్లో హారిక, రసజ్ఞ ,చరణ, అమూల్య, ప్రణవి, రమ్య ,ప్రణవి ,లక్ష య, సంధ్య, అలేఖ్య, అరుంధతి, విద్యార్థులు పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు, అంతే కాకుండా, గ్రూప్ సాంగ్ లో ద్వితీయ స్థానం సాధించిన వారిలో రమ్య ,అరుంధతి, హారిక ,సంధ్య ,మేఘన, అమూల్య, రసజ్ఞ, లక్షయ, చరని, ప్రవళి పాల్గొన్నారనీ, కవిత్వంలో మేఘన విద్య స్థానంలో, కథలు రాయడంలో మేఘన తృతీయ స్థానంలో నిలిచారని, వచ్చే సంవత్సరం జనవరి నెలలో జరిగే రాష్ట్రస్థాయి గ్రూప్ డాన్స్ లో కూడా విద్యార్థులు అవకాశం లభించిందని ప్రిన్సిపాల్ వివరించారు,

# వివాహ వేడుకల్లో పాల్గొన్న తుడి లచ్చన్న

గంగాధర,ప్రభాత వార్త:



గంగాధర మండలం గోపాల్ పల్లి గ్రామానికి చెందిన గుండెల్లి మల్లేశం అన్న తిరుపతి కూతురు వివాహానికి హాజరైన సామాజికవేత్త తుడి లచ్చన్న నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీ యల్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ సరఫరా నిలిపివేత

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం తక్కలపల్లి విద్యుత్ సబ్స్టేషన్ లో అదనంగా మంజూరైన 5 ఏం వి ఏ అదనపు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు పనులను శనివారం రోజు నిర్వహిస్తున్నన్న దున శనివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిరుపై వే యడం జరుగు తుందని దీనివలన తక్కలపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని తకలపల్లి, మేడమ్పల్లి ,మానాల, గ్రామాలకు, అలాగే మల్యాల క్రాస్ రోడ్డు లోని సబ్ స్టేషన్ లో నెలవారి మరమ్మత పనుల నిర్వహణ చేపడుతున్న మధ్యాహ్నం 2: 30 నుండి 4 గంటల వరకు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, దీనివలన మల్యాల, ముత్యం పేట, రాజారం ,నూకపల్లి, మల్యాల క్రాస్ రోడ్ గ్రామాలలో వినియోగదారులకు అలాగే వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని మల్యాల విద్యుత్ ఏ ఈ దయానంద్ కోరారు,

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్లినిక్ డే

మల్యాల , ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం క్లినిక్ డే నిర్వహించారు, ఈ సందర్భంగా గర్భిణీలకు ఆరోగ్య పరిశీలనతో పాటు అవసరమైన పరీక్షలు నిర్వహించి, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు, సమాజ ఆరోగ్యాన్ని మీరు పరిచయం దిశగా ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మునుముందు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి మోనిక తెలిపారు,

# ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేయాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఈనెల 26న ఢిల్లీలో నిర్వహించనున్న రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా తలపెట్టిన రాజ్యాంగ హక్కుల సాధన సభకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు తొగరు స్వామి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు ఢిల్లీ సభ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత పార్లమెంటుకు డా.బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని, జాతీయ స్థాయిలో మాలమహర్ అనుబంధ కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవో 99, జీవో 29



రాజ్యాంగ వ్యతిరేకమని, వీటిని తక్షణమే పునఃసమీక్షించాలని నిరసన తెలియజే యనున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని 15 శాతం నుండి 20 శాతానికి పెంచాలన్నారు. దళితులపై దాడులు అరికట్టి, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, న్యాయస్థానాల్లో, రాజ్యసభలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కరెన్సీ నోట్లపై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను ముద్రించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సహకారాలు అందించాలని పేర్కొన్నారు. రాజ్యాంగ పీఠికను ప్రేయర్లలో తప్పకుండా చదివేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు జూపాక శ్రీనివాస్, సొల్లు బాబు, బత్తుల సమ్మయ్య, డాక్టర్ రమేష్, కత్తరమళ్ళ సదానందం, సొల్లు దశరథం, కోడం నరసింగం, జూపాక నరసింగం తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో రిటైర్డ్ డీఎస్పీ మృతి

-- స్థానిక ఎస్ఐ నివాళి...



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ డీఎస్పీ గడ్డం రామస్వామి (73) శుక్రవారం వీణవంక మండల కేంద్రంలోని స్వగృహంలో తుది శ్వాస విడిచారు. కానిస్టేబుల్ గా విధుల్లో చేరి అంచెలంచెలుగా హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ, ఎస్ఐ, సిఐ, డీఎస్పీ గా పదోన్నతి పొంది 2011 లో డీఎస్పీ గా రిటైర్మెంట్ అయ్యారు. కాగా మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. డీఎస్పీ మరణ వార్త సమాచాంర అందుకొన్న వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి ఆయన పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# ఎస్జీఎఫ్టి పోటీలో జాతీయ స్థాయికి ఎంపికైన సంగీత

**కమలాపూర్, ప్రభాత వార్త:**



69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలలో టిజి మోడల్ స్కూల్ కమలాపూర్ విద్యార్థిని మౌటం సంగీత సీఈసీ సెకండ్ ఇయర్ అండర్ - 19 విభాగం వాలీబాల్ క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయిలో మధ్యప్రదేశ్ లోని ఆదర్శ గద్వాల్, నర్సింగాపూర్ లో నవంబర్ 13 నుండి 17 తేదీల్లో జరిగిన పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనిత తెలిపారు. జాతీయస్థాయిలో కూడా మంచి ప్రతిభను ప్రదర్శించి కళాశాలకు, గ్రామానికి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయ బృందం రాజు, తల్లిదండ్రులు కోరుతూ అభినందనలు తెలిపారు.

# చొప్పదండి వార్త



# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు తాటి పెల్లి గురుకుల విద్యార్థిని ఎంపీక

మల్యాల, ప్రభాత వార్త



ఇటివల హన్మాజీపేట లో జరిగిన ఎస్.జి.ఎఫ్. ఉమ్మడి కరీంనగర్ అండర్ 17 కబడ్డీ బాలికల విబాగంలో ప్రతిభ కనబరిచిఈనెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక లో జరిగే రాష్ట్ర స్థాయి పాఠశాలల అండర్ 17 కబడ్డి పోటీలకు మల్యాల మండలం తాటి పెల్లి గురుకుల పాఠశాల కు చెందిన మనిషా అనే విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మానస ,పి.ఇ. టి.మధులిక తేలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాద్యాయులు, ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కి ఎంపికైన మనీషాను అభినందించారు.

# విద్యార్థుల ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన

మల్యాల , ప్రభాత వార్త



మల్యాల మండలం కేంద్రంలో ని బ్లాక్ చౌరస్తా వద్ద శుక్రవారం మల్యాల సిఐ నీలం రవి,ఎస్ఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో 150 వ జాతీయ వందేమాతరం పూర్తి చేసుకున్న సందర్భంగా వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో పాటు స్థానిక ప్రజలు కలిసి జాతీయ వందేమాతరం గీతాలాపన చేశారు,అంతేకాకుండా స్థానిక గ్రామపంచాయతీ వద్ద, మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల తోపాటు కార్యాలయాలలో కూడా గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు

# గవర్నర్ పర్యటన బిసి నాయకుల ముందస్తు అరెస్టు

**చొప్పదండి ప్రభాతవార్త,** రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన నేపథ్యంలో బీసీ సంఘాల నాయకులను పోలీస్ లు ముందస్తు అరెస్టు చేశారు గవర్నర్ శుక్రవారం శాతవాహన యూనివర్సిటీకి సంబంధించిన 2 వ స్నాతకొచ్చవ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకాను నేపథ్యంలో గవర్నర్ వస్తే తమను ముందస్తుగా అరెస్టు చేయడం ఏంటని ప్రజాస్వామ్యంలో నిరసనలు ధర్నాలు తెలుపు హక్కు అందరికీ ఉందని అరెస్ట్ అయిన బీసీ సంఘం నాయకులు కరీంనగర్ జిల్లా బిసి సంఘం ఉపాధ్యక్షులు ఆకుల సురేష్ చొప్పదండి మండల బీసీ సంఘం అధ్యక్షులు ఏ గొల్లపు రాజకుమార్ అన్నారు



# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

- వేములవాడ అర్బన్ ఎంఈఓ సదానందం
- వేములవాడ ప్రభుత్వ పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త





వేములవాడ పట్టణంలో గవర్నమెంట్ హై స్కూల్ లో చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలను వేములవాడ అర్బన్ ఎంఈఓ సదానందం,జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ ప్రారంభించారు. అనంతరం చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదికవేదిక తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలోప్రతి సంవత్సరం చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. బాల బాలికలలో శాస్త్రీయ స్వభావాన్ని, తార్కిక ఆలోచనలను, సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికిగత 37 సంవత్సరాలుగా జన విజ్ఞాన నివేదిక కృషి చేస్తుందని అన్నారు. శాస్త్ర ప్రచారంలో అత్యుత్తమ సైన్స్ ప్రచార సంస్థగా జాతీయ అవార్డు పొందిన వేదిక జనవిజ్ఞాన వేదిక అని ఈ కార్యక్రమం నాలుగు దశలలో జరుగుతోంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ, ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి లక్ష్మణ్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రవీందర్, జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు జింక శ్రీధర్, బాలకృష్ణ ,మల్లేశం, సలీం తదితరులు పాల్గొన్నారు....

# బ్యాంక్ లోన్ కట్టలేదని ఇంటికి తాళం రోడ్డున పడ్డ వృద్ధ దంపతులు

**న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన వృద్ధ దంపతులు**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



తమకు తెలియకుండా తమ చిన్న కుమారుడు శ్రీనివాస్ లోన్ తీసుకొని డబ్బులు కట్టకపోవడంతో ఓ ప్రయివేట్ కంపెనీ వారు ఇంటికి తాళం వేశారని,దీనితో తాము వీధిన పడ్డామని,ఎలా అయినా తమను ఆదుకోవాలని ఓ వృద్ధ దంపతులు పోలీసులను ఆశ్రయించిన సంఘటన వేములవాడలో చోటు చేసుకుంది. వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామం రాజనగర్ కు చెందిన మల్లారం రాజయ్య కు ఇద్దరు కొడుకులు కాగా చిన్న కుమారుడు శ్రీనివాస్ ఇల్లును తన పేరు మీదికి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అవసరం నిమిత్తం ఓ ప్రయివేటు కంపెనీలో ఇల్లును తాకట్టు పెట్టి లోన్ తీసుకొని కొన్ని నెలలు సక్రమంగా చెల్లించాడు. అయితే గత సంవత్సర కాలంగా లోన్ కట్టకపోవడంతో ఫైనాన్స్ కంపెనీ వారు నోటీస్ జారీ చేశారు. అయినా శ్రీనివాస్ లోను డబ్బులు చెల్లించకపోవడంతో కంపెనీవారు కోర్టుకు వెళ్లగా కోర్టు ఆదేశాలతో కంపెనీ వారు ఇంటికి వచ్చి ఇంట్లో ఉన్న శ్రీనివాస్ తల్లిదండ్రులను బయటకి తరిమేసి, సామగ్రిని బయట పడేసి తాళం వేసారు.14 లక్షలు కడితేనే ఇంట్లోకి వెళ్తారని ప్రైవేటు కంపెనీ వారు తెలిపారని, అంత డబ్బు ఎక్కడి నుండి తేవాలని ఆవేదన వ్యక్తం చేశారు.దీనితో వృద్ధులైన రాజయ్యపోచవ్వ వారి పెద్దకొడలు సుశీల వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసులను ఆశ్రయించి తమకు ఎలా అయినా న్యాయం చేయాలని కోరారు.తమ కొడుకు చేసిన పనికి తాము రోడ్డున పడ్డామని,రెండు రోజులుగా ఇంటి ముందే వుంటున్నామని,చలికి తట్టుకోలేకపోతున్నామని బోరున విలపిస్తున్నారు. అయితే సమస్య కోర్టు పరిధిలో ఉండటంతో తాము ఏమి చేయలేమని, న్యాయపరంగా సమస్య పరిష్కరించుకోవాలని వారికి సూచించారు.తమకు న్యాయం చేయాలని కోరుతూ వృద్ధ దంపతులు విలపిస్తున్న తీరు స్థానికులను కలిచివేసింది.

# విద్యార్థి దశనుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**వేములవాడ టౌన్ సీఐ వీర ప్రసాద్**

**పోలీస్ స్టేషన్ ను సందర్శించిన వివేకానంద స్కూల్ విద్యార్థులు**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ అన్నారు. పట్టణంలోని వివేకానంద హై స్కూల్ విద్యార్థులు వేములవాడ కూరగాయల మార్కెట్, మున్సిపల్ పార్క్ తో పాటు పోలీస్ స్టేషన్ ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసుల పని తీరు, సమాజం లో పోలీసుల పాత్ర పై విద్యార్థులకు వివరించారు. అనంతరం సీఐ వీరప్రసాద్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశనుండే ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మైనర్ లు వాహనాలు నడపొద్దని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఓ విద్యార్థి పోలీసులు ఖైదీని ఎన్ని సంవత్సరాల వరకు శిక్ష విధించవచ్చు అని అడగగా సీఐ 24 గంటల్లోపు అరెస్ట్ చేసిన వ్యక్తిని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గడీల ప్రసాద్ తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**ఎస్సై ప్రశాంత్ రెడ్డి**

ప్రభాతవార్త కొనరావుపేట

సైబర్ సెక్యూరిటీపై మండలంలోని నిజామాబాద్ గ్రామంలో శుక్రవారంఎస్ఐ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం నమోదవుతున్న పలు కేసుల గురించి తెలిపారు అలాగే మీకు ఈ మధ్యనే పంట డబ్బులు వస్తాయని సైబర్ మోసగాళ్లకు తెలుసు కనుక వారు మీ ఫోన్ కు ఎలాంటి మెసేజ్ కు స్పందించద్దని ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాల గురించి తెలిపారు. ఈ మధ్య బ్యాంకు అధికారులమని ఆరోగ్య శ్రీ అధికారుమని తెలిపి పలువురు సైబర్ మోసాలకు పాల్పడుతున్న తీరు వివరించారు. పర్సనల్ బ్యాంకు కాత వివరాలు ఓటిపి తదితరవివరాలు ఎవరితోనుపంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికిగురయినట్లయితే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలనీ, వీలైనంత తొందరగా పోలీస్ స్టేషన్ కు రావాలని తెలిపారు. అలాగే డయల్ 100 పోలీస్ ఎమర్జెన్సీ సర్వీస్ గురించి వివరించారు. ప్రజల విపత్కర సమయంలో డయల్ 100వినియోగించుకోవాలని, పోలీస్ వ్యవస్థ 247 ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. గ్రామం లో ఏవైనా శాంతి భద్రతల సమస్యలు ఉంటె నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఇందులో ఎవరి మధ్య వర్తిత్వం అవసరం లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు



## వేములవాడ వార్త

# వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో గీతాలాపన

వందేమాతరం గీతం దేశభక్తికి శాశ్వత ప్రతీక

వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



వందేమాతరం గీతం రచించబడి 150 ఏళ్ళు పూర్తయిన ఈ సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో విద్యార్థుల తో కలిసి ముకుమ్మడిగా గీతాలాపన చేయటం జరిగింది అని అనంతరం విద్యార్థుల కు పళ్ళు పంపిణీ చేయటం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు.ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉత్సాహభరితంగా ఈ వేడుకలు జరుగుతున్నాయి అని, బంకిమ్ చంద్ర చటర్జీ 1875 లో రచించిన ఈ గీతం స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణనిచ్చింది అని. "వందే మాతరం" అనే మంత్రం అప్పటి యువతలో దేశభక్తిని రగిలించింది అని,ఈ గీతం భారత జాతీయోద్యమానికి ఆత్మగా నిలిచింది అని. ఇది కేవలం ఒక పాట కాదు ఇది దేశప్రేమ, త్యాగం, ఐక్యతలకు ప్రతీక అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాజం, కానిస్టేబుల్‌లు వెంకటేష్, శ్రీనివాస్,సతీష్, ఆరిఫ్,రమేష్,లహరి ప్రియ, వినయ్‌లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు

వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త






విద్యార్థులు తోటి విద్యార్థులను ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ తెలిపారు వేములవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐ వీరప్రసాద్ విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు, విద్యార్థి జీవితంపై దాని ప్రభావం మరియు సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించే విధానం గురించి వివరించారు. ర్యాగింగ్ నేరపూరిత చర్య అని, దానిలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ , ఫ్యాకల్టీ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# అందరినీ ఆకట్టుకుంటున్న రచ్చపల్లి అంగన్వాడి పాఠశాల

### చిన్నారులకు ఆట పాటలతో ఆకట్టుకుంటున్న టీచర్లు

మంథని ప్రభాతవార్త:





అంగన్వాడి పాఠశాలలు కేవలం పౌష్టికాహారాన్ని చిన్నారులకు అందించడమే కాదు వారికి ఆటపాటలతో విద్యాబుద్ధులు నేర్పిస్తూ పలువురికి ఆదర్శంగా రచ్చపల్లి అంగన్వాడి పాఠశాల నిలుస్తుంది. మంథని మండలం రచ్చపల్లి, అడ్యాల గ్రామాలకు చెందిన అంగన్వాడి పాఠశాలలు రెండు ఒకే ఆవరణంలో నిర్వహించడంతో పాటు పాఠశాల ఆవరణం సుందరంగా, ఆహ్లాదకరంగా ఉండే విధంగా అంగన్వాడి టీచర్లు, ఆయాలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కుంటున్నారు. అంగన్వాడి పాఠశాలలో చిన్నారులకు, ప్రీస్కూల్ విద్యార్థులకు ప్రతి రోజు పౌష్టికాహారం అందించడంతో పాటు, కోడిగుడ్లు చిన్నారులకు అందిస్తున్నారు. ఈ పాఠశాలలోని టీచర్లు ఆషాఢపు సునీత, సరిత చిన్నారులతో మమేకమై ఆటపాటలతో వారికి విద్య బుద్ధులు నేర్పుతున్నారు. పాఠశాల వాతావరణం పులచెట్లతో నిండి ఉండటంతో చిన్నారులు పాఠశాలకు రావటానికి ఉత్సాహం చూపిస్తున్నారు. చిన్నారులకు అందించే కోడిగుడ్లు , బాలంమృతం, మురుకులు, ఆహారం ప్రతి రోజు క్రమం తప్పకుండా టీచర్లు అందించటం తో పాటు పాఠశాల పరిధి లోని గర్భిణీ స్త్రీలకు ప్రతిరోజు భోజనము, పాలు కోడిగుడ్లు అందిస్తున్నారు. అదే విధంగా ఇక్కడ విద్యార్థులకు ఆట పాటల తో పాటు చదువును టీచర్లు నేర్పుతున్నారు. 40 రోజుల నుండి పాఠశాలను సందర్శించని సూపర్ వైజర్రచ్చపల్లి, అడ్యాల గ్రామంలోని అంగన్వాడి పాఠశాలలను గత 40 రోజుల నుండి సంబంధిత సూపర్వైజర్ సందర్శించక పోవటం విశేషం. ప్రతి వారానికి ఒక రోజు సూపర్వైజర్ కు కేటాయించిన సెక్టార్ పరిధిలోని అంగన్వాడి పాఠశాలలను తనిఖీ చేసి అక్కడ ఉన్న సమస్యలను పరిష్కారం చేయాల్సిన బాధ్యతను సంబంధిత సూపర్వైజర్ విస్మరించారు. సూపర్వైజర్ సలహాలు సూచనలు ఇవ్వాల్సి ఉండగా గత 40 రోజుల నుండి రచ్చపల్లి అంగన్వాడి పాఠశాలను సందర్శించక పోయినను ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలలోని విద్యార్థులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా సమర్థవంతంగా విధులను నిర్వహించడం పట్ల టీచర్లకు విధుల పట్ల ఉన్న అంకితభావం తెలుస్తుంది. సూపర్వైజర్ నిరక్ష్య ల్లి పై సిడిపివో ను వివరణ అడగగా సెక్టార్ పరిధిలోని సూపర్వైజర్లు క్రమం తప్పకుండా వారంలో ఒకరోజు ప్రతి అంగన్వాడి సెంటర్ ను సందర్శించాలని, నెలల తరబడి సందర్శించక పోవటాన్ని ఆమె తప్పు పట్టారు. దీని గురించి సంబంధిత సూపర్వైజర్ వివరణ కోరనున్నట్లు ఆమె తెలిపారు. ఏది ఏమైనా పర్యవేక్షణ చేయాల్సిన సూపర్వైజర్ నెలల తరబడి రాకుండా ఉన్నను రచ్చపల్లి అంగన్వాడి పాఠశాలల ఉపాధ్యాయుల అంకిత భావాన్ని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### ఎస్సి సబ్ ప్లాన్ నిధులతో
### సిసి రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనులకు భూమి పూజ

మంథని రూరల్ ప్రభాతవార్త:

ఐటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని మండలం పుట్ట పాక గ్రామం లోని ఎస్సి కాలనీలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ రూ.5లక్షలతో చేపట్టిన సి సి రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మండలానికి ఎస్సి సబ్ ప్లాన్ నిధులు రూ.2 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇట్టి నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజి లాంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టుతున్నామని ,రాబోయే రోజుల్లో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, మండల అధ్యక్షుడు మంథని రాకేష్, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దిరాజు ప్రభాకర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చాట్లపల్లి సంతోష్, మాజీ సర్పంచులు అయిలి శ్రీనివాస్, కల్వల రాజేశం, , కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

### ముత్తారం సింగల్ విండో చెర్మన్ అల్లాడి యాదగిరిరావు

ముత్తారం, ప్రభాతవార్త:

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి, మద్ధతు ధర పొందాలని ముత్తారం సింగల్ విండో ౘెర్మన్ అల్లాడి యాదగిరి రావు అన్నారు. శుక్రవారం ముత్తారం మండల కేంద్రంతోపాటు అడవీ శ్రీరాంపూర్, ఒడేడు, లక్కారం, సర్వారం, మైదం బండ, మచ్చుపేట, పోతారం, హరిపురం, జిల్లలపల్లి, సీతంపేట, ఇప్పల పల్లి, రామగిరి మండలంలోని రామయ్యపల్లి, ఆదివారంపేట, లద్నాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండిరచిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో కార్యాలయ సిబ్బంది, డెరెక్టర్లు, గ్రామస్తులున్నారు.



## ప్రజల్లో దేశ భక్తిని నింపిన వందేమాతర గీతం

### ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త:



స్వాతంత్ర సమరంలో దేశ ప్రజల్లో వందేమాతర గీతం దేశ భక్తిని నింపి, జాన జాగృత గీతంగా మారిందని ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు. బంకించంద్ర చటర్జీ వ్రాసిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని శుక్ర వారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్, రెవెన్యూ ఉద్యోగులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. భారత జాతి ఐక్యతా భావనకు, ఆత్మగౌరవానికి, కవితాత్మక రూపాన్ని ఈ వందేమాతర గీతం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

# మంథని వార్త

## మున్సిపల్ కార్యాలయంలో వందేమాతర గీతాలాపన

మంథని ప్రభాతవార్త:



వందేమాతరం గీతంరచించి 150 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం మంథని మున్సిపల్ సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆధ్వర్యములో మున్సిపల్ సిబ్బంది అందరు వందేమాతరం గీతం ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వందేమాతర గీతం గురించి రచయిత గురించి వివరించారు.

## ఇల్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

మంథని ప్రభాతవార్త :



తన ఇల్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని షెడ్యూల్ ట్రైబల్ నేషనల్ కమిషనర్ మెంబర్ ఊషణ్ నాయక్‌ను మంథని మాజీ కౌన్సిలర్ కుర్ర లింగయ్య శుక్రవారం హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. హైకోర్టు ఉత్తర్వులు దిక్కరించి నా ఇంటిని కూల్చి వేశారని, అక్రమ నిర్మాణం అని చెప్పి నా ఇంటి నిర్మాణం కూల్చివేసిన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో అయన కోరారు. మంథని పట్టణంలోని ఎరుకల ఏకలవ్య కులస్తుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## క్రీడా స్ఫూర్తితో కొ..కో చాంపియన్షిప్ పోటీల నిర్వహణ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:



క్రీడా స్ఫూర్తితో కొక్కో చాంపియన్షిప్ పోటీల నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో తెలంగాణ సినియర్ ఇంటర్ జిల్లా కోకో చాంపియన్షిప్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తెలంగాణ సినియర్ ఇంటర్ జిల్లా కోకో చాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే బృందాలకు, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. కోకో ఛాంపియన్షిప్ పోటీలు విజయవంతంగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, జిల్లా ఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి స్ఫూర్తితో వందేమాతరం గీతాలాపన

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన కార్యక్రమం శుక్రవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. విద్యార్థులు సమూహంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కే. వేణు మాట్లాడుతూ వందేమాతరం గీతం కేవలం గానం మాత్రమే కాదు, అది మన దేశ ఆత్మను ప్రతిబింబించే సంకేతం. విద్యార్థులు జాతీయతా స్ఫూర్తిని ఆచరణలో చూపిస్తూ దేశ అభివృద్ధిలో తమ పాత్రను చాటుకోవాలి అని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్ మాట్లాడుతూ సమాజ సేవే విద్యార్థి ధర్మం. దేశభక్తిని హృదయంలో నిలిపి, ప్రజా సేవలో భాగస్వాములు కావాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జైపాల్ రెడ్డి, ప్రమోద్, బాలకృష్ణ రెడ్డి, జయశీల, అనిల్, తిరుపతి, సుమన్, శ్యాం కుమార్, దీక్షిత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవంబర్ 10 న ఐటిఐ విద్యార్థులకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళా

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

జగిత్యాల పరిసర ప్రాంతాల ఐ.టి.ఐ పాసైన అభ్యర్థుల కోసం పీఎం నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా 2025 నవంబర్ 10వ తేదీ సోమవారం ప్రభుత్వం ఐటిఐ జగిత్యాల ధరూర్ క్యాంపు,వద్ద ఉదయం10 గంటలకు నిర్వహించనున్నారు ఈ మేళాకు ఎల్ అండ్ టి కంపెనీ,వరుణ్ మోటార్స్,స్కెండర్ ఎలక్ట్రికల్స్,రాణే ఇంజిన్వాల్వ్,పాజిటివ్ ఎనర్జీ సొల్యూషన్స్,విండ్ పవర్ హైదరాబాద్,టాటా మోటార్స్,ఆదర్శ మోటార్స్, ఎంఆర్ఎఫ్-హైదరాబాద్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు హాజరుకానున్నారు అప్రెంటిషిప్ చేయదలచిన అభ్యర్థులు ముందుగా డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు.అప్రెంటిస్‌షిప్ఇండియా.జీవోవి.ఇన్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని అప్రెంటిషిప్ రిజిస్ట్రేషన్ కాపీ ఎస్ఎస్ సి మెమో,ఐ.టి.ఐ పాస్ సర్టిఫికేట్,టిసి ఆధార్ కార్డు జిరాక్స్ లతో హాజరుకావాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ గంట్యాల రవీందర్ తెలిపారు.

## యువతే దేశ భవిష్యత్తు

కొండగట్టు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల

ఫ్రెషర్స్ డే వేడుకలలోఎస్పీ అశోక్ కుమార్

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి కొండగట్టు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పోలీసు అధికారి ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ విద్య అనేది కేవలం ఉద్యోగానికి సాధనం కాదు, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే మార్గదర్శి శక్తి అని అన్నారు. యువత దేశానికి బలం, భవిష్యత్తు కాబట్టి వారు చట్టాన్ని గౌరవించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. అదే విధంగా సాంకేతిక పరిజ్ఞానం తో పాటు మానవీయ విలువలను కూడా అలవరచుకోవడం ప్రతి విద్యార్థి లక్ష్యంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియాలో సమయాన్ని వృథా చేయకుండా నేర్చుకునే దిశగా వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి తెలియని లింకులు, ఫేక్ అకౌంట్లను నమ్మవద్దని సూచించారు. ర్యాగింగ్, మత్తు పదార్థాలు విద్యార్థుల జీవితాన్ని చెడగొడతాయని ఎస్పీ స్పష్టం చేశారు. కళాశాలల్లో స్నేహపూర్వక వాతావరణం నెలకొని ఉండాలనీ, సీనియర్లు, జూనియర్లు పరస్పర గౌరవ భావంతో వ్యవహరించాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి, ఈ అంశాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం విద్యార్థుల మొదటి కర్తవ్యం అని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలను సాధించండి అని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎస్పీ సూచనలను అభినందించారు.



## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలి

ధర్మపురి,ప్రభాతవార్త



వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగించుకోవాలని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య అన్నారు. ధర్మపురి మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ రైతులు తమ పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఏఎంసీ ఉపాధ్యక్షులు సంగ నర్సింహులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్ చీపిరిశెట్టి రాజేష్,అప్పం తిరుపతి, ఏ ఏవో నవ్య ,ఏఎంసీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణలో జాగ్రత్తలు తీసుకోవాలి

ఎంపీడీవో ప్రేమ్ సాగర్

ప్రభాతవార్త, పెగడపల్లి



మొక్కల సంరక్షణలో జాగ్రత్తలు తీసుకోవాలని పెగడపల్లి ఎంపీడీవో ప్రేమ్ సాగర్ పేర్కొన్నారు. మండలంలోనిరాజారాంపల్లి, కీచులాటపల్లి , ఎల్లాపూర్ గ్రామాల్లోని నర్సరీలను, పల్లె ప్రకృతి వనాలను, వడ్ల కొను గోలు కేంద్రాలను శుక్రవారం ఎంపీడీవో పరిశీలించి పలు సూచనలు చేశారు. మొక్కల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వన సేవకులకు, క్షేత్ర సహాయకులకు సూచనలు చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని పరిశీలించి మార్చురైజేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శశికుమార్ రెడ్డి , ఏపీఓ అనిల్ ,టిఏ నాని, గ్రామపంచాయతీ కార్యదర్శులు నరేందర్, డి శ్రీనివాస్, క్షేత్ర సహాయకులు మల్లేశం ,లక్ష్మి ,కారోబార్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి స్కూల్ కాలేజ్ వందేమాతర గేయం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జగిత్యాల పట్టణంలో కేంద్ర ప్రభుత్వము జారీచేసిన ఆదేశాలనుసారము శ్రీ బొందుకూరి శ్రీనివాస్ గృహ ప్రాంగణంలో వందేమాతర గేయాన్ని ఉదయం 10 గంటలకు ఆలపించడం జరిగింది వందేమాతర గేయం రచింపబడి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి స్కూల్ కాలేజీలలో దేశమంతా భారతీయులందరూ వందేమాతర గీతాన్ని ఆలపించాలని ఈ గీతాలాపనలో సమరసత ఉండాలి అని వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ గౌరయ్య బొందుకూరి రాకేష్ రాజ మల్లయ్య తిరుపతి పబ్బరాజు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో స్వయంభుగా వెలసిన కాలభైరవ సమేత శ్రీ స్వయంభు అష్టభుజ దుర్గా ఆలయ నిర్మాణానికి శుక్రవారం పండితుల వేదమంత్రోచ్ఛారణల నడుమ శంకుస్థాపన చేశారు.అనంతరం ఆలయ నిర్మాణ స్థలంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులచే సామూహిక హోమం పూర్ణాహుతి నిర్వహించారు.భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ధన,వస్తు, సేవా,రూపే నా సహకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు,పండితులు బ్రహ్మ శ్రీ శ్రీపెల్లి బ్రహ్మచారి రేవెల్లి తిరుపతి చారి, ఎదులాపురం భాస్కర చారి, కట్ట సురేష్ చారి, తిప్పర్తి అరవింద చారి తదితరులు పాల్గొన్నారు.

## సాముహిక వందేమాతర గీతం ఆలాపన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలో విశ్వ హిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో 150 అడుగుల జాతీయ పతాకం తో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మోడల్ స్కూల్ వద్ద నుండి బస్టాండ్ వరకు జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీగా తరలివచ్చి బస్టాండ్ వద్ద జాతీయ పతాకం ఉంచి సామూహిక వందేమాతరం గీతం ఆలాపనచేశారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు అరుణ్ మాట్లాడుతూ దేశప్రజల హృదయాల్లో జాతీయవాదం యొక్క శాశ్వత జ్వాలను రగిలిస్తూనే ఉందని నేటికీ యువతలో ఐక్యత, దేశభక్తి మరియు నూతన శక్తికి మూలంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ హిందూ పరిషత్ ,బజరంగ్ దళ్ మండల అధ్యక్షులు కుంభార్ కార్ అరుణ్, ఎనగందుల రమేష్‌లీడ్ ఇండియా ఆర్గనైజర్ తాడూరి శ్రీనువాసు,వి హెచ్ పి పట్టణ అధ్యక్షులు అంకం సతీష్,ఉపాధ్యాయులు రామకృష్ణ రావు, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి, చౌటపెల్లి తిరుపతి,అంకం లింబాద్రి,పాత సంతోష్ అందే అజయ్,గోపు రాకేష్,ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు, వివిధ సంఘ నాయకులు, దుకాణదారులు, యువత, పాల్గొన్నారు.

## ఇంకా ఎవరైనా బాధితులుంటే ఆశ్రయించాలి

పెద్దపల్లి ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

అమాయకులను మాయ మాటలతో మోసం చేసి కోట్లు కొల్లగొట్టిన చిట్టీ వ్యాపారి హనుమాన్ ప్రసాద్‌కు సంబంధించి ఇంకా ఎవరైనా బాధితులుంటే ఆశ్రయించాలని పెద్దపల్లి ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని భరత్ నగర్‌కు చెందిన హనుమాన్ ప్రసాద్ చిట్టీల పేరుతో కోట్లు కొల్లగొట్టి పెద్దపల్లి నుంచి గత సంవత్సరం పెద్దపల్లిని వదిలి హైదరాబాద్‌కు మకాం మార్చాడని, సుమారు 100కు పైగా బాధితులు ఉండగా, నమ్మకంగా ఉండే హనుమాన్‌ప్రసాద్ మోసం చేశాడని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేయగా, హనుమాన్ ప్రసాద్‌ను అరెస్ట్ చేశామని తెలిపారు. హనుమాన్ ప్రసాద్ వద్ద మోసపోయిన బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని సూచించారు.

# ఎస్ హెచ్ జీ సభ్యులకు ఇందిరా మహిళాశక్తి చీరలు

◆సిద్ధమవుతున్న 64 లక్షల చీరలు

◆ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :





రాష్ట్రంలోని అన్ని మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేసేందుకు ఇందిరా మహిళా శక్తి చీరలు(యూనిఫామ్స్) సిద్ధవుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల పంపిణీ చేసే ఇందిరా మహిళా శక్తి చీరల(యూనిఫామ్స్) ఉత్పత్తి ప్రక్రియ, ఇతర అంశాలను నేరుగా తెలుసుకునేందుకు రాష్ట్రంలోని 32 జిల్లాల నుంచి జిల్లా సమాఖ్య అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు జిల్లాకు రాగా, వారితో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద మహిళలకు చీరలు అందజేయడంతో ఇటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కార్మికులు ఎంతో నైపుణ్యంతో చీరలు నేస్తారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేశామని తెలిపారు.మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందితే తమ కుటుంబంతోపాటు సమాజ అభివృద్ధి సాధ్యమనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి పథకంలో మహిళలను భాగస్వామ్యులను చేస్తుందని వెల్లడించారు. ప్రతి ఎస్ హెచ్ జీ మహిళా రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళా ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించి, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

### వస్త్ర ఉత్పత్తి పరిశీలన

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వెంకట్రావునగర్ లోని మరమగ్గాల యూనిట్, గీతానగర్ లోని ప్రాసెసింగ్ యూనిట్, వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంను పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి మరమగ్గాల పై సిద్ధం అవుతున్న చీరలను ఇంచార్జి కలెక్టర్, ఆయా జిల్లాల మహిళా సంఘాల బాధ్యులు నేరుగా పరిశీలించారు. దారం నుంచి చీరల తయారయ్యే విధానాన్ని చూసి, దాని వివరాలను కార్మికులు, యజమానులను మహిళలు అడిగి తెలుసుకున్నారు. తాము వివిధ రకాల చీరలు కొనుగోలు చేసి వినియోగిస్తామని, మొదటి సారి వాటి తయారీ ప్రక్రియ, ఇతర దశలు, ప్యాకింగ్, గోడౌన్ ను నేరుగా చూసే అవకాశం వచ్చిందని తెలిపారు. కార్మికుల నైపుణ్యం, తయారీ విధానంపై అవగాహన వచ్చిందని పేర్కొన్నారు. ఎంతో నాణ్యతతో ఇందిరా మహిళా శక్తి చీరలు సిద్ధమవుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర్ రావు, డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు

# రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో వందేమాతరం గీతాలాపన

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ హాజరై అధికారులు, సిబ్బందితో కలిసి వందేమాతరం సామూహిక గీతాలాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలంలో జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఆర్ఐలు వామన మూర్తి, మల్లేశం, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్, సంధ్య, వివిధ వింగ్స్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సిసి హరీష్ తదితరులున్నారు. అదేవిధంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, పోలీసు సిబ్బందితో కలిసి వందేమాతరం గీతాలాపన చేశారు.

# పాఠశాలలను రెగ్యులర్‌గా తనిఖీ చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రతి మండలంలోని మండల విద్యాశాఖ అధికారి తన పరిధిలోని పాఠశాలలను రెగ్యులర్‌గా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విద్యాశాఖ సంబంధించి జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాల పురోగతి వివరాలను ఆన్‌లైన్ లో నమోదు చేయకపోవడం వల్ల పెద్దపల్లి జిల్లా వెనుకబడి ఉందని కలెక్టర్ తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు రెగ్యులర్ గా పాఠశాలలను ఫీల్డ్ విజిట్ చేస్తూ సదరు వివరాలు ఆన్‌లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మండల విద్యాధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఇంటర్ డిస్ట్రిక్ట్ ఖోఖో ఛాంపియన్ షిప్ పోటీలు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అట్టహాసంగా ఇంటర్ డిస్ట్రిక్ట్ ఖోఖో ఛాంపియన్ షిప్ పోటీలు గత రెండు రోజులుగా అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రెఫరీ బోర్డ్ చైర్మన్ కె.సదానందం, కన్వీనర్ వి.సూర్య ప్రకాష్, ఇండియన్ టీం ఉమెన్ కోచ్ ఈ.నర్సయ్య, పోటీల నిర్వహణ కమిటీ డాక్టర్ వేల్పుల సురేందర్, డాక్టర్ బి.నారాయణ, తెలంగాణ కోకో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, పెద్దపల్లి జిల్లా కోకో అసోసియేషన్ ఆర్గ నెజర్స్ అధ్యక్షులు డాక్టర్ వి.కుమారస్వామి, కార్యదర్శి టి.లక్ష్మణ్ పాల్గొన్నారు. 55 మ్యాచ్లకు గాను 21 మ్యాచ్లు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇందులో టిజి పోలీస్ జట్టుపై ఆదిలాబాద్ జట్టు, ఎంబి నగర్ జట్టుపై హైదరాబాద్ జట్టు, కరీంనగర్ జట్టుపై నల్గొండ జట్టు (ఉమెన్), నల్గొండ జట్టుపై మెదక్ జట్టు, నిజామాబాద్ జట్టుపై కరీంనగర్ జట్టు, వరంగల్ జట్టుపై ఆదిలాబాద్ జట్టు (ఉమెన్), మెదక్ జట్టుపై హైదరాబాద్ జట్టు (ఉమెన్), ఖమ్మం జట్టుపై నిజామాబాద్ జట్టు(ఉమెన్), ఎంబి నగర్ జట్టుపై రంగారెడ్డి జట్టు విజయం సాధించింది. అదేవిధంగా టిజి పోలీస్ జట్టుపై వరంగల్ జట్టు, ఖమ్మం జట్టుపై మెదక్ జట్టు, హైదరాబాద్ జట్టుపై ఆదిలాబాద్ జట్టు (ఉమెన్), నిజామాబాద్ జట్టుపై పెద్దపల్లి జట్టు, నల్గొండ జట్టుపై హైదరాబాద్ జట్టు, ఖమ్మం జట్టుపై నల్గొండ జట్టు(ఉమెన్), మెదక్ జట్టుపై రంగరెడ్డి జట్టు(ఉమెన్), కరీంనగర్ జట్టుపై ఎంబి నగర్ జట్టు (ఉమెన్), కరీంనగర్ జట్టుపై ఆదిలాబాద్ జట్టు విజయం సాధించింది.

# అట్టహాసంగా హాకీ అసోసియేషన్ శతాబ్ది వేడుకలు

గోదావరి ఖని,ప్రభాత వార్త:



భారత జాతీయ హాకీ అసోసియేషన్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది (సెంటినరీ) వేడుకలను శుక్రవారం దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామగిరి మండలం సెంటినరీ కాలనీ రాణి రుద్రమాదేవి క్రీడా మైదానంలో హాకీ మ్యాచ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, ఐఎన్‌టియూసీ సెంట్రల్ సెక్రటరీ ఏ.రామారావు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత జాతీయ క్రీడ హాకీ అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడని, ఒలింపిక్స్‌లో భారతదేశానికి తొలి బంగారు పతకాలు అందించిన క్రీడ హాకీయన్నారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశంలోని ప్రతి గ్రామానికి హాకీ క్రీడను పరిచయం చేసిన భారత హాకీ అసోసియేషన్, గత శతాబ్ద కాలంలో అట్టడుగున ఉన్న క్రీడాకారులకు చేయూతనందించి, దేశానికి అత్యుత్తమ హాకీ క్రీడాకారులను అందించడం గర్వకారణమన్నారు. గత వందేళ్ల స్ఫూర్తిదాయక సేవలను స్మరించుకుంటూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో పెద్దపల్లి హాకీ అసోసియేషన్ భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ముకేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ సలీం, సభ్యులు కె.ఎల్.ఎన్. ప్రసాద్, సదానందం, నరసింహారెడ్డి, శేషగిరి, నాగరాజు, ఆరిఫ్, చంద్రపాల్, రంజిత్, రాజ్ నిఖిల్, అడ్డూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శత వసంతాలు పూర్తి చేసుకున్న భారత హాకీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:




భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన హాకీ క్రీడ వంద సంవత్సరాలు (07.11.1925 నుండి 07.11.2025) పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా హాకీ క్రీడాకారులు పండగ జరుపుకున్నారు. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో హాకీ క్రీడ శత వసంతాల ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో హాకీ క్రీడకు ప్రసిద్ధి చెందిన హుజురాబాద్ ప్రాంతంలో గత ఏడు దశాబ్దాలుగా అనేక మంది క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచి హుజురాబాద్ హాకీ క్రీడా ఖ్యాతిని దశదిశలా వ్యాప్తి చేశారు. హుజురాబాద్ లో హాకీ క్రీడకు పునాది వేసిన ఆనాటి ఉపాధ్యాయులు జి. పాండురంగా చారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్ తెలిపారు. హుజురాబాద్ అంటేనే హాకీ....హాకీ అంటేనే హుజురాబాద్...అని రాష్ట్ర వ్యాప్తంగా పేరు తీసుకువచ్చిన హాకీ క్రీడాకారులకు, క్రీడాకారిణిలకు ఈ శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్ (రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్), కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి టి. శ్రీనివాస్ (హాకీ కోచ్)లను కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ సింగ్ (కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్), కార్యదర్శి సురేందర్ సింగ్ లు ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జెఏసి ఉమ్మడి జిల్లా చైర్మన్‌గా తుల్లా నాగరాజు

పెద్దపల్లి, (ప్రభాతవార్త):



తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జెఏసి ఉమ్మడి జిల్లా చైర్మన్‌గా తుల్లా నాగరాజు నియమితులయ్యారు. గురువారం కరీంనగర్‌లో గల లక్ష్మీ సాయి బాంకెట్ హాల్‌లో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి, కన్వీనర్ సాయిల్, చంద్రా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. జెఏసి ఉమ్మడి జిల్లా చైర్మన్‌గా తుల్లా నాగరాజు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీల నిర్మాణం పూర్తి కాగానే ఆందోళనలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వే

గోదావరిఖని, (ప్రభాతవార్త):



ప్రజల జీవన స్థితిగతులపై జాతీయ గణాంక శాఖ సర్వే నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో నగర ఇన్‌ఛార్జి కమిషనర్ జే.అరుణశ్రీతో కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి, సర్వే ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలలో రామగుండం ఉందని, పట్టణాలు, గ్రామాలలో ప్రజల ఉపాధి, స్థితిగతులపై సర్వే చేసినట్లు తెలిపారు. ప్రజల ఉపాధి స్థితిగతులపై నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా రామగుండం పట్టణంలో సర్వే ప్రారంభించామని చెప్పారు. తొలుత సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ప్రత్యేక ట్యాబ్ ద్వారా 12 కుటుంబాలను ఎంపిక చేస్తామన్నారు. ఇందులో కుటుంబ యజమాని పేరు, సభ్యుల వివరాలు, విద్యార్హతలు, వృత్తి విద్య కోర్సులు, స్వయం ఉపాధి తదితర అంశాలు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ మారుపతి ప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శంకర్ రావు, మున్సిపల్ వార్డు ఆఫీసర్ సంతోష్ కుమార్, బిల్ కలెక్టర్ ఉమా రాణి, మెప్మా సెక్షన్ ఆర్‌పి భాగ్యలక్ష్మి తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి కళా ఉత్సవ పోటీలలో ద్వితీయ బహుమతి

కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు ఈ .ఓం రెడ్డి , దుర్గాప్రసాద్ లకు గురువారం హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ 2025 విజువల్ ఆర్ట్స్ గ్రూప్ 2డి ట్రైబల్ టాయ్స్ మేకింగ్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి మరియు 3000 రివార్డు సాధించారు .రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఈ. ఓమిరెడ్డి, బి. దుర్గాప్రసాద్ లను కళాశాల ప్రిన్సిపల్ హెచ్. రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి ,జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, బలరాం, నీలిమ, శ్రీనివాస్, రాజయ్య, రాజు, ఆర్ట్ టీచర్ ఆడెపు రజినీకాంత్ ,కళాశాల అధ్యాపకులు సంపత్, నాగమణి, సంపత్ లు విద్యార్థులను అభినందించారు.

## సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

గోదావరిఖని, (ప్రభాతవార్త):



ఈ నెల 15, 16న పెద్దపల్లిలో జరుగనున్న సిఐటియు జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు పిలుపునిచ్చారు. మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలో కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. రెండు రోజులపాటు జరిగే మహాసభల్లో జిల్లాలోని 30రంగాలు, 14మండలాలు, జిల్లాలోని మున్సిపల్, గ్రామపంచాయతీ, అంగన్వాడీ, ఆశ, సింగరేణి ఉద్యోగులు, హమాలి బిల్డింగ్, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్, ఎన్టిపిసి, సింగరేణి, ఆర్ఎఫ్‌సిఎల్, రైల్వే, విద్యుత్తు రంగాలలోని కాంట్రాక్టు కార్మికులు, రైస్ మిల్ ఆపరేటర్లు సంఘం, డ్రైవర్ల సంఘం, పంపు హౌస్ కార్మికుల సంఘం తో పాటు కాంట్రాక్టు కార్మిక సంఘాల నుంచి సుమారు 1000 మంది ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. నిరంతరం కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు మహాసభల జయప్రదానికి ఆర్థిక, సహాయ సహకారాలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, కోశాధికారి ఎం.రామాచారి, ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, తుంగపిండి మల్లేష్, గుండు కనకయ్య, ముత్తునూరి సంపత్, బి.అశోక్, డి.శ్రీనివాస్ తదితరులున్నారు.

## మైసమ్మ గుళ్ళ కూల్చివేత... పై బిజెపి ఆందోళన

గోదావరిఖని, (ప్రభాతవార్త):

గోదావరిఖని నగరంలో గత రెండు రోజుల క్రితం మైసమ్మ గుళ్ళ కూల్చివేత పై భారతీయ జనతా పార్టీ భగ్గుమంది.హిందూ ధార్మిక సంఘాలు, కుల సంఘాలు, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ఐక్యవేదికగా ఉద్యమ కార్యచరణ ప్రకటించారు. గోదావరిఖనిలో నాలుగు గంటల పాటు జరిగిన శాంతియుత ఆందోళనకు సామాన్య జనం సైతం కదిలివచ్చింది. వద్దురా నాయనా.. కాంగ్రెస్ పాలన అంటూ పెద్ద పెట్టున నినదించింది. కోర్టు ఆర్డినెన్స్ ప్రకారమే కూల్చారంటూ జనహిత పేరుతో సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఓ వ్యక్తి రోడ్డు మీదకు వచ్చి ఆ ఉత్తర్వులు చూపించాలనీ, లేదంటే బడితపూజ తప్పదంటూ హెచ్చరించింది.ముందుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఉదయం 10 గం.లకు సమావేశమైన ఐక్య వేదిక నాయకులు భారీ ర్యాలీగా రామగుండం కార్పొరేషన్ కార్యాలయంకు చేరుకున్నారు. అప్పటికే కార్యాలయం అన్ని ద్వారాలను పోలీసులు మూసివేశారు. దాంతో కార్యాలయం బయట బైఠాయించి పెద్ద పెట్టున నినాదాలు చేశారు. పలుకుల సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ రామగుండంకు ఎమ్మెల్యే ఎవరో అర్థం కావడం లేదనీ, ఆయన అనుచర వర్గమంతా తామే ఎమ్మెల్యేలమని చెప్పుకుంటూ ఏది కనిపిస్తే అది కూల్చివేయడం ఏమిటని వేదిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.2009లో సుప్రీంకోర్టు ఆర్డినెన్స్ నం.262 ప్రకారం ట్రాఫిక్ కు అంతరాయం కలిగే ప్రదేశాల్లో ఉన్న మందిరాలను ప్రజలతో చర్చించాకే నిర్ణయం తీసుకోవాలని చెబుతుందనీ, కానీ రామగుండంలో మాత్రం తానే కోర్టు అన్న విధంగా స్థానిక ప్రజాప్రతినిధి వ్యవహరించడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం అభివృద్ధికి ఒక్క పైసా కూడా తీసుకురాకుండా సింగరేణి, ఎన్టీపీసీ సంస్థలతో బలవంతంగా సీఎస్ఆర్ నిధులను ఖర్చు చేయించి తానే ప్రభుత్వం నుంచి తీసుకవస్తున్నట్లు ఫోజులు కొట్టడం ఏమిటని ప్రశ్నించారు. కార్తీక పౌర్ణమి రోజున అర్ధరాత్రి దాటాక జనం నిద్రిస్తున్న సమయంలో మైసమ్మ గుళ్లను కూల్చివేయడం బాధాకరమన్నారు.కలెక్టర్ వచ్చి వెంటనే కమిషనర్ ను సస్పెండ్ చేయాలని పట్టుబట్టారు. కలెక్టర్ కు ఫోన్ చేయగా మీటింగ్ లో ఉన్నాడని చెప్పడంతో అనంతరం రాజీవ్ రహదారి వద్దకు ర్యాలీగా చేరుకొని అక్కడ గంట పాటు మండుటెండలో బైఠాయించారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక నాయకులు కొండపర్తి సంజీవ్, కోమల్ల మహేశ్, కౌశిక హరి, కందుల సంధ్యారాణి, మేకల గోపాలకృష్ణ యాదవ్, పిడుగు కృష్ణ, సుల్వ లక్ష్మీ నరసయ్య, అయోధ్య రవీందర్, సంపత్, కట్టా సురేష్ భవాని, వెంచర్ల మహేష్ తో పాటు వందల సంఖ్యలో బీఆర్ఎస్, బీజేపీ, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం కాలయాపనపై యూనియన్ నాయకులు ఆగ్రహం

గోదావరిఖని ,(ప్రభాతవార్త):





....అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయాన్ని శుక్రవారం హైదరాబాద్ మార్క్స్ భవన్ లో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ నేతృత్వంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ముఖ్యంగా చర్చించారు.సభలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, కార్యదర్శి ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన వాగ్దానాలను ప్రస్తుత ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలులో పెట్టలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం కనీస వేతనాలు పెంపు వెంటనే చేయాలి, లేదంటే పరిస్థితి మరింత కష్టతరమవుతుందని హెచ్చరించారు.సభలో ఇతర రాష్ట్ర కమిటీ సభ్యులు, కార్యదర్శులు, ఇటువంటి కార్మికుల సమస్యలపై మెరుగైన చర్యలకు ఆహ్వానం పలుకారు. రాష్ట్ర ఆఫీస్ బేరర్లలో అరుణ అక్క, జనార్దన్, అనురాధ, భూమన్న, జె సీతారామయ్య, గంట నాగయ్య, ఆకుల వెంకన్న, శివాజీ, కామ్రేడ్ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు సాధించిన వారికి అభినందన

భూపాలపల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త

నవంబర్ 4,5 తేదీలలో జరిగిన సింగరేణి కంపెనీ లెవల్ కల్చరల్ పోటీలలో భూపాలపల్లి ఏరియా లోని ఉద్యోగులు పతకాలు సాధించారు. అందుకు గాను భూపాలపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి శాల్వ కప్పి బహుమతులను అందచేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ముందుగా పతకాలు సాధించి ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. అలాగే సింగరేణి ఉద్యోగులు తమ విధులు నిర్వర్తించడంలోనే కాకుండా క్రీడలలోనూ అత్యుత్తమ ప్రతిభ చాటడం గర్వించదగిన విషయం అని అన్నారు. సంస్థ తరపున క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అన్ని విధాల సాయం అందజేయడం కొనసాగుతుందని తెలిపారు. యువ ఉద్యోగులు మరియు మహిళా ఉద్యోగులు వీరిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు రావాలని తెలియ జేశారు . !!పతకాలుసాధించిన ఉద్యోగుల వివరాలు. అడిచర్ల శ్రీనివాస్ ప్రథమ స్థానం లో కూచిపూడి నృత్యంలో విజేతగా నిలువగా, రెండు ద్వితీయ స్థానం లో జానపద నృత్యం మరియు ఖవ్వాలి లో బహుమ తులు సాధించారు

## టిఆర్పి లో పలువురు చేరిక

భూపాలపల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త

భూపాలపల్లి లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో టీఆర్పీ పార్టీలో పలువురు చేరారు.జిల్లాలో ఎలక్ట్రిషన్ యూనియన్ నుండి జిల్లా అధ్యక్షుడిగా కంకల అశోక్ ను టిఆర్పి పార్టీలో రవి పటేల్ నియమించారు.జిల్లా వర్తక వ్యాపార జిల్లా అధ్యక్షుడిగా టిఆర్పి పార్టీ నుండి అనుమాల శ్రీనివాస్ ను రవి పటేల్ నియమించడం జరిగింది.అనంతరం పార్టీలో చేరిన అశోక్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో ఎన్ని ప్రభుత్వాలు మారినా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ జీవితాలు ఇంతవరకు ఏ మార్పు చెందలేదు స్వతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినా రాజ్యాంగం అమలై సంక్షేమ పథకాలు కూడా సామాన్య ప్రజలకు ఇంతవరకు అందడం లేదు, కనుక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది. సబ్బండ వర్గాలకు న్యాయం జరిగే విధంగా ఉండాలని కానీ ఈ రాష్ట్రం బలిసిన వాళ్ల చేతుల్లోనే బంది అయింది ఆ సంకెళ్లను విడిపించడం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీలో క్రియాశీలకంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి 2028లో టిఆర్పి పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం కార్యకర్త నుండి కష్టపడి పనిచేసి మన జెండా ఎజెండా గడప గడపకు తీసుకెళ్లడంలో మా వంతు కృషి చేస్తామని పార్టీలో చేరిన అశోక్ శ్రీనివాస్ అన్నారు.